ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com




సంపుటి-1 | సంచిక - 164 | శనివారం 14 మార్చి 2026 | పేజీలు -8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

# మంత్రులు స్థానిక పోరుకు సిద్ధమవ్వాలి



- ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు, ఇప్పటివరకు గెలుపు మనదేనని సీఎం వ్యాఖ్య..
- ఏప్రిల్ 1 నుంచి 90 రోజులపాటు 'జలధార' కార్యక్రమం ప్రారంభం..
- మే 15 నుంచి కాలువలకు నీటి విడుదలకు ముందస్తు ఏర్పాట్లు..
- మార్చి 16న జిల్లాలవ్యాప్తంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు..
- ఇరాన్,ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రత్యేక కేబినెట్ సబ్‌కమిటీ..
- గ్యాస్ కొరతపై సమీక్ష , అవసరమైతే ఇండక్షన్ స్టవ్‌ల వినియోగం... సిఎం చంద్రబాబు..

**అమరావతి (తెలుగోడు), మార్చి 13 :**

రాజధాని అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో శుక్రవారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర పరిపాలన, వ్యవసాయం, నీటి వనరులు, అంతర్జాతీయ పరిస్థితులు, ఎన్నికల సన్నద్ధత వంటి పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రులకు ముఖ్యమంత్రి కీలక సూచనలు చేశారు. వచ్చే ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని పేర్కొంటూ అందరూ ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని మంత్రులకు ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన ఎన్నికలన్నింటిలోనూ ప్రభుత్వం విజయాలు సాధించిందని, వచ్చే ఎన్నికల్లో కూడా అదే విజయపథం కొనసాగించాలని సీఎం స్పష్టం చేశారు. ఏ ఎన్నిక వచ్చినా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన మంత్రులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో భూగర్భ జలమట్టాలను పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని సీఎం వెల్లడించారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి 90 రోజులపాటు 'జలధార' కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. వర్షపు నీటిని నిల్వ చేయడం, చెరువులు, కాలువల పునరుద్ధరణ, నీటి సంరక్షణ చర్యలు చేపట్టడం ఈ కార్యక్రమం లక్ష్యమని వివరించారు. మే 15 నుంచి ప్రధాన కాలువలకు నీటి విడుదల చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. రైతులు ముందుగానే సాగు పనులకు సిద్ధం కావడానికి అవసరమైన సమాచారం అందించాలని మంత్రులకు సూచించారు.ప్రాజెక్టుల పురోగతిపై కూడా సీఎం సమీక్ష నిర్వహించారు. వెలుగొండ ప్రాజెక్టు ఫేజ్-1 పనులను ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే కృష్ణా నది కరకట్టలో బలహీనంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే బలోపేత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.మార్చి 16న స్వాతంత్ర్య సమరయోధుడు పొట్టి శ్రీరాములు జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని సీఎం సూచించారు. అన్ని జిల్లాల్లో అధికారికంగా కార్యక్రమాలు జరగాలని ఆదేశించారు. ఈ వేడుకల నిర్వహణ కోసం మంత్రి సవిత ఆధ్వర్యంలో కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వంటగ్యాస్ సరఫరా పరిస్థితులపై కూడా చర్చ

2లో

## దేశంలోనే తొలి ఏఐ క్యాంపస్ అమరావతిలో



- అమరావతి బిట్స్ క్యాంపస్‌పై రూ.1000 కోట్ల పెట్టుబడి..
- రెండు దశల్లో 7 వేల మంది విద్యార్థులకు అవకాశాలు..
- ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్ వంటి ఆధునిక కోర్సులు..
- మంత్రి నారా లోకేశ్...

**అమరావతి (తెలుగోడు), మార్చి 13 :**

రాజధాని అమరావతిలో నిర్మాణం జరుగుతున్న బిట్స్ పిలానీ క్యాంపస్ దేశంలోనే తొలి ఏఐ క్యాంపస్‌గా అభివృద్ధి చేయనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు వివరించారు. శుక్రవారం ఉండవల్లిలోని మంత్రి నివాసంలో జరిగిన సమావేశంలో క్యాంపస్ నిర్మాణ ప్రణాళికలు, విద్యా కార్యక్రమాలపై సమగ్ర (మిగతా 2లో)

## ఎల్‌పీజీ గ్యాస్‌పై భయాందోళనలు వద్దు

- పశ్చిమాసియా యుద్ధంతో గృహవాయువు సరఫరాపై స్పష్టీకరణ..
- ఆసుపత్రులు, వసతి గృహాలకు తొలి ప్రాధాన్యం..
- భయంతోనే బుకింగ్‌లు భారీగా పెరిగినట్లు వెల్లడి..
- రాష్ట్రాలకు అదనంగా కిరోసిన్ పంపిణీ..
- ఇంధన ఉత్పత్తిలో దేశం స్వయం సమృద్ధి .. కేంద్రం



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), మార్చి 13 :**

పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో దేశంలో గృహవాయువు కొరత ఏర్పడుతుందన్న ఆందోళనలపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. గృహవాయువు సరఫరాలో ఎలాంటి సంక్షోభం లేదని స్పష్టం చేసింది. ప్రజలు భయాందోళనలకు లోనై ముందస్తు బుకింగ్‌లు చేయాల్సిన (మిగతా 2లో)

## జంతు కొవ్వు ఉందని చెప్పేందుకు మీరు నిపుణులా

- సిబిఐ దర్యాప్తు కొనసాగుతున్నప్పుడు జోక్యం ఉండదు..
- ఆధారాలు ఉంటే సిబిఐకు ఇవ్వాలని సూచన..
- మానూరు శ్రీనివాస్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం ...



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), మార్చి 13 :**

లడ్డూ కల్తీ వ్యవహారం పై సుప్రీంలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. తాజా వివాదం పైన దాఖలైన పిటిషన్ పై ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం విచారణ చేపట్టింది. లడ్డూ తయారీలో జంతు కొవ్వు, రసాయనాలు కలిసాయని జరుగుతున్న ప్రచారాన్ని పిటిషనర్ ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ధర్మాసనం తీవ్ర ప్రశ్నలు సంధించింది. జంతు కొవ్వు కలిసిందని చెప్పేందుకు మీరు నిపుణులా అంటూ పిటిషనర్‌ను ప్రశ్నించింది. ఇలాంటి ఆరోపణలు చేసే ముందు ఆధారాలు ఉండాలని స్పష్టం చేసింది. ఈ వ్యవహారం ఇప్పటికే సిబిఐ దర్యాప్తులో ఉన్నందున ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం పేర్కొంది. ఏవైనా ఆధారాలు ఉంటే సిబిఐకు అందజేయాలని సూచించింది. ఈ కేసులో మానూరు శ్రీనివాస్ దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది. విచారణ సందర్భంగా ధర్మాసనం ఇలాంటి పిటిషన్లను అనుమతించే అంశం పైన కూడా కీలక వ్యాఖ్యలు చేసింది. ఇక రాష్ట్రంలో ఈ వ్యవహారం రాజకీయంగా పెద్ద దుమారం రేపుతోంది. అధికార పక్షం, విపక్షం మధ్య పరస్పర ఆరోపణలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగుతుండగా, వివిధ వర్గాలు తమ తమ వాదనలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డు ఉన్నతాధికారితో ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. ఆ కమిషన్ విచారణలో భాగంగా దేవస్థాన అధికారుల నుంచి అవసరమైన సమాచారాన్ని సేకరిస్తోంది. ఇక తాజా పిటిషన్‌లో ఈ వివాదం కారణంగా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తే అవకాశముందని పిటిషనర్ పేర్కొన్నారు. ఆ అంశాలను ప్రస్తావించిన ధర్మాసనం స్పష్టమైన వ్యాఖ్యలు చేసింది.

## ఎపి జెన్కో అద్భుత ప్రతిభ

- ఒకే రోజు 6160 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ..
- 6160 మెగావాట్ల ఉత్పత్తితో 93.19 శాతం సామర్థ్యాన్ని సాధించడం గొప్ప విషయం..
- అధికారులను అభినందించిన సిఎం చంద్రబాబు..



**అమరావతి (తెలుగోడు), మార్చి 13 :**

ఏపీ పవర్ జనరేషన్ కార్పొరేషన్ విజయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ఏపీ జెన్కో ఒకే రోజు 6160 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సాధించి సరికొత్త చరిత్ర సృష్టించిందని వ్యాఖ్యానించారు. ఈ నెల 11వ తేదీన, 6160 మెగావాట్ల ఉత్పత్తితో 93.19 శాతం సామర్థ్యాన్ని సాధించడం గొప్ప విషయమని తెలిపారు. ఈ రికార్డు ఒక్కరోజే సాధించడం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగానికి సాక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఘనత సాధించడంలో భాగస్వాములైన జెన్‌కో ప్లాంట్ల కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది, ఉన్నతాధికారులకు, శాఖా మంత్రికి, మొత్తం జెన్‌కో టీమ్‌కు సీఎం ప్రత్యేక అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వ 20 నెలల పాలనలో విద్యుత్ రంగం పుంజుకుని వెలుగులు జిమ్ముతోంది అనేందుకు ఈ ఘనత సాక్ష్యమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో జెన్‌కో సాధించే విజయాలు రాష్ట్రానికి మాత్రమే కాకుండా, దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఒకే రోజు 6160 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించటం జెన్‌కోకి చరిత్రాత్మక ఘనత అని వెల్లడించారు.

## ఎపి హైకోర్టు జడ్జిగా జస్టిస్ లిసాగిల్ ప్రమాణం

**ప్రమాణస్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్**



**అమరావతి (తెలుగోడు), మార్చి 13 :**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లిసా గిల్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు ఆవరణలో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆమెతో ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు పంజాబ్, హరియాణ రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు (మిగతా 2లో)

## వంటగ్యాస్ కొరతపై హెూటల్స్ యజమానుల ఆందోళన

- ఆర్థిక మంత్రి పయ్యావులతో కలసి చర్చలు..
- ఆంక్షలతో హోటల్స్ నడిపేందుకు సిద్ధమని వెల్లడి..
- సోమవారం నిర్ణయం తీసుకుంటామన్న మంత్రి ...



**అమరావతి (తెలుగోడు), మార్చి 13 :**

రాష్ట్రంలో వంటగ్యాస్ కొరత తీవ్రమవుతున్న నేపథ్యంలో విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అమరావతిలోని సచివాలయంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిశారు. గ్యాస్ కొరత కారణంగా హోటల్ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన పలు కీలక చర్యలపై చర్చించారు. విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్యాస్ పొదుపు కోసం తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ పలు ప్రతిపాదనలు మంత్రి ముందు ఉంచారు. గ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు హోటళ్ల పనివేళలను కుదించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి సోమవారం హోటళ్లకు సెలవు దినంగా ప్రకటిస్తే గ్యాస్ పొదుపునకు అవకాశం ఉంటుందని సూచించారు. రెస్టారెంట్లలో లభించే మెనూను కుదించాలని, అలాగే ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ వ్యాపారాన్ని నియంత్రించడం ద్వారా గ్యాస్ వినియోగాన్ని అదుపు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం రెస్టారెంట్లకు కేవలం 75శాతం మాత్రమే గ్యాస్ సరఫరా జరుగుతోందని, హోటళ్లకు (మిగతా 2లో)

## పయ్యావుల ఆర్థిక మంత్రి కాదు.. అప్పుల మంత్రి

- జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్..
- రాష్ట్ర అప్పుల లెక్కలు బయటపెట్టాలి...
- హెరిటేజ్‌కు రాయితీలపై పేర్ని నాని విమర్శలు..



**తాడేపల్లి (తెలుగోడు), మార్చి 13 :**

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌పై వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర విమర్శలు చేశారు. ఆయన నోరు తెరిస్తే పచ్చి అబద్ధాలే వస్తున్నాయని మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన, వైఎస్ జగన్ చేసిన ఆరోపణలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డాక్యుమెంట్ ఆధారాలతో జగన్ మాట్లాడారని, ఆయన చెప్పిన విషయాల్లో ఒక్కటి అయినా అబద్ధమని నిరూపించగలరా అని ప్రభుత్వాన్ని సవాల్ చేశారు. వైఎస్ జగన్ ప్రెస్‌మీట్‌లో ప్రస్తావించిన అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అన్నారు. డాక్యుమెంట్లతో చెప్పిన విషయాలను ఖండించే ధైర్యం ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై నిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.ఒక ఎమ్మెల్యే మహిళను మోసం చేసిన ఘటనపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పేర్ని నాని ప్రశ్నించారు. మహిళలను వేధిస్తే అదే చివరి చూపు అని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడు ఎందుకు మౌనం వహిస్తున్నారని విమర్శించారు. ఐదుసార్లు అబార్షన్ చేయించిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాల్సిందిపోయి బాధితురాలిపైనే కేసు పెట్టడం దారుణమన్నారు. ప్రభుత్వం బాధితురాలికి న్యాయం చేయాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.రాష్ట్ర అప్పులపై అసలు లెక్కలు వెల్లడించాలని పేర్ని నాని డిమాండ్ చేశారు. ఇప్పటికే రూ.3.27 లక్షల కోట్ల అప్పు చేసినట్లు జీవోలు ఉన్నాయని తెలిపారు. అయితే (మిగతా 2లో)

## అసోంలో రూ.4,500 కోట్ల ప్రాజెక్టులు ప్రారంభించిన మోడీ

**కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం**



**గువాహటి (తెలుగోడు), మార్చి 13 :**

అస్సాం అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు. రూ.4,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. షెడ్యూల్ ప్రకారం కోకరాఝార్‌లోని బహిరంగ సభలో మోదీ ప్రసంగించాల్సి ఉన్నప్పటికీ వాతావరణ ప్రతికూలత కారణంగా వేదిక వద్దకు చేరుకోలేకపోయారు. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అస్సాం అభివృద్ధికి రూ.4,500 కోట్లతో పలు పనులు ప్రారంభించామని, ఇందులో రూ.1,100 కోట్లు బోడోలాండ్ ప్రాంతంలోని రోడ్ల కోసం ఖర్చు చేయనున్నామని చెప్పారు. అస్సాం మేళా ఇనీషియేటివ్ మూడో దశలో అస్సాంలో రోడ్ల అనుసంధానం మరింత పటిష్టమవుతుందని (మిగతా 2లో)

తెలుగోడు

# మంత్రులు స్థానిక పోరుకు సిద్ధమవ్వాలి



(మొదటి పేజి (తరువాయి)

జరిగింది. గ్యాస్ అందుబాటులో లేకపోతే ప్రజలు ఇండక్షన్ స్టవ్‌లను కొనుగోలు చేస్తున్నారని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థ పనితీరుపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించారు. వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారుల పనితీరుపై రహస్య నివేదికను ఏప్రిల్ 2న సమర్పిస్తానని సీఎం తెలిపారు. ఈ నివేదికలో శాఖల లక్ష్యసాధన, ఫైళ్ల పరిష్కారం వేగం, కేంద్ర నిధుల వినియోగం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను పరిశీలిస్తామని చెప్పారు. ఈ నివేదిక ఆధారంగా 2026--27 ఆర్థిక సంవత్సరంలో పనితీరును మరింత మెరుగుపరచుకోవాలని మంత్రులకు సూచించారు. నీటి వనరుల నిర్వహణలో ఆదాయం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సీఎం పేర్కొన్నారు. పంచాయతీల మాదిరిగానే జలవనరుల శాఖ కూడా నీటి పన్ను వసూలు చేసే విధానాన్ని పరిశీలించాలని ఆ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు సూచించారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని స్థిరత్వ దిశగా తీసుకువచ్చామని, ఇక ఇప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగాల్సిన సమయం వచ్చిందని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు టేక్ ఆఫ్ దశలోకి వెళ్లాలని ఆయన అన్నారు. మంత్రులు, అధికారులు టెక్నాలజీని విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. అలా చేస్తేనే శాఖల లక్ష్యాలు వేగంగా సాధ్యమవుతాయని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంలో మంత్రులు చురుకుగా వ్యవహరించాలని కూడా సీఎం హితబోధ చేశారు. ఇప్పటివరకు చేసిన పనులను ప్రజలకు సమర్థంగా వివరించడంలో కొంత వెనుకబడ్డామని, ఇకపై ఆ లోటు ఉండకూడదని మంత్రులకు సూచిస్తూ సీఎం సమావేశాన్ని ముగించారు.

# దేశంలోనే తొలి ఏఐ క్యాంపస్ అమరావతిలో




(మొదటి పేజి (తరువాయి)

వివరాలు సమర్పించారు. అత్యాధునిక సాంకేతిక విద్యతో పాటు వ్యవసాయం, వాతావరణ మార్పులు, ఆరోగ్య సంరక్షణ వంటి రంగాల్లోనూ ప్రత్యేక కోర్సులు అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. అమరావతిలో నిర్మిస్తున్న ఈ విద్యా కేంద్రం ద్వారా విద్యార్థులకు భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన సాంకేతిక విద్య అందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వారు పేర్కొన్నారు. ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ వంటి ఆధునిక కోర్సులను ఇక్కడ ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. రెండు దశల్లో సుమారు ఏడు వేల మంది విద్యార్థులు చదివేలా క్యాంపస్ నిర్మాణాన్ని ప్రణాళికబద్ధంగా చేపడుతున్నామని తెలిపారు. ఈ క్యాంపస్ అభివృద్ధికి వచ్చే ఐదేళ్లలో సుమారు వెయ్యి కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టనున్నట్లు కూడా వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా భవిష్యత్ సాంకేతికతలకు కేంద్రంగా నిలిచే విధంగా ఈ క్యాంపస్ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ గ్రీన్ బిల్డింగ్ విధానాలు, పునర్వినియోగ శక్తి వనరులను వినియోగించనున్నామని వెల్లడించారు. మంత్రి లోకేశ్ నిర్మాణ ప్రణాళికలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అమరావతి క్యాంపస్‌ను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు వేగవంతం చేయాలని ప్రతినిధులను కోరారు. అనంతరం మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణతో కూడా బిట్స్ ప్రతినిధులు సమావేశమై క్యాంపస్‌లో నిర్మించే భవనాల నమూనాలను వివరించారు. మందడం, వెంకటపాలెం మధ్య సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన సుమారు 70 ఎకరాల్లో ఈ క్యాంపస్ నిర్మించనున్నారు. మూడు దశల్లో అభివృద్ధి చెందే ఈ విద్యా కేంద్రం భవిష్యత్‌లో ఏఐ ప్లస్ క్యాంపస్‌గా రూపుదిద్దుకోనుందని ప్రతినిధులు తెలిపారు. రెండున్నరేళ్లలో తొలి దశ అడ్మిషన్లకు సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.

# ఏపి హైకోర్టు జడ్జిగా జస్టిస్ లిసాగిల్ ప్రమాణం

(మొదటి పేజి (తరువాయి)

నుంచి జస్టిస్ లిసా గిల్ ఏపీ హైకోర్టుకు బదిలీపై వచ్చారు. కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వుల మేరకు ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఏపీ హైకోర్టులో జస్టిస్ లిసా గిల్ సీనియారిటీలో రెండో స్థానంలో కొనసాగుతారు. హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్నారు. ఆ వెంటనే జస్టిస్ లిసా గిల్ సీజేగా నియమితులు కానున్నారు. ఏపీ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా ఆమె చరిత్ర పుటలకెక్కనున్నారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్ జనరల్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు సీనియర్ న్యాయవాదులు తదితరులు హాజరయ్యారు. ఏపీ హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తుల నియామకానికి ఆమోదం ఉండగా.. ప్రస్తుతం 33 మంది ఉన్నారు. జస్టిస్ లిసా గిల్ రాకతో ఈ సంఖ్య 34కు పెరిగింది. ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఈ ఏడాది ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్నారు. ఆ తర్వాత ఆమె సీజేగా నియమితులు కానున్నారు. దీంతో ఏపీ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా రికార్డ్ సృష్టించనున్నారు.

# ఎల్‌పీజీ గ్యాస్‌పై భయాందోళనలు వద్దు

(మొదటి పేజి (తరువాయి)

అవసరం లేదని తెలిపింది. పెట్రోలియం సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ దేశంలో గృహ అవసరాల కోసం వాడే వాయువు సరఫరాలో అంతరాయం ఉండదని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా ఆసుపత్రులు, వసతి గృహాలు వంటి అవసరమైన సేవలకు గృహవాయువు సరఫరాకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. యుద్ధానికి ముందు దేశవ్యాప్తంగా రోజువారీ సగటు బుకింగ్‌లు సుమారు 55.7 లక్షలు ఉండగా మార్చి 12 నాటికి అవి 75.7 లక్షలకు పెరిగినట్లు తెలిపారు. ఈ పెరుగుదల భయాందోళనల ప్రభావంగానే చోటు చేసుకున్నదని వివరించారు. ప్రజలు అవసరానికి మించి బుకింగ్‌లు చేయకుండా సహకరించాలని కోరారు. దేశంలో గృహవాయువు ఉత్పత్తి గతంతో పోల్చితే గణనీయంగా పెరిగిందని కేంద్రం తెలిపింది. మార్చి 2026 నాటికి ఉత్పత్తి దాదాపు 40 శాతం పెరిగిందని వెల్లడించింది. అదనంగా రాష్ట్రాలకు సుమారు 48 వేల కిలోలీటర్ల కిరోసిన్ పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు.

గృహవాయువుపై ఒత్తిడి తగ్గించేందుకు పైపుల ద్వారా సహజ వాయువు వినియోగాన్ని పెంచాలని ప్రజలకు సూచించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో వాణిజ్య వినియోగదారులు స్థానిక నగర వాయువు పంపిణీ సంస్థను సంప్రదించి పైపు సహజ వాయువు కనెక్షన్ పొందవచ్చని తెలిపారు. దేశంలో ముడి చమురు శుద్ధి సామర్థ్యం 258 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉందని, పెట్రోల్ డీజిల్ ఉత్పత్తిలో దేశం స్వయం సమృద్ధిని సాధించిందని సుజాతా శర్మ వెల్లడించారు. వాణిజ్య వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కూడా తెలిపారు.

# వంటగ్యాస్ కొరతపై హెూటల్ యజమానుల ఆందోళన


(మొదటి పేజి (తరువాయి)

ఇచ్చే కోటా గ్యాస్ మరో రెండు రోజుల్లో పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ ÷వ్ స్టార్ హోటల్స్ ప్రెసిడెంట్ స్వామి మాట్లాడుతూ, ÷వ్ స్టార్ హోటళ్లకు మరో 5 నెలల వరకు సరిపడా అఔఉ గ్యాస్ కనెక్షన్ ఉందని తెలిపారు. అయితే, సాధారణ హోటళ్లు మూతపడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హోటల్ యజమానుల సమస్యలను విన్న మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందించారు. అన్ని హోటళ్లు ఒకేసారి కాకుండా, ప్రాంతాల వారీగా షెడ్యూల్ ప్రకారం తెరిచి ఉంచేలా ఆలోచన చేయాలని మంత్రి సూచించారు.

గ్యాస్ కొరతపై చర్చించేందుకు సోమవారం తర్వాత మంత్రుల కమిటీ సమావేశం కానుందని, ఆ రోజు హోటల్ అసోసియేషన్ ప్రతినిధులను కూడా పిలిచి చర్చించి కీలక నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. బర్నర్ల వినియోగం తగ్గించడం, ఇతర పొదుపు చర్యలపై ప్రభుత్వం త్వరలోనే స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయనుందని మంత్రి పేర్కొన్నారు. కాగా, వంటగ్యాస్ కొరత ప్రభావం సామాన్యులతో పాటు హోటల్ పరిశ్రమపై తీవ్రంగా పడుతోంది. ప్రభుత్వం తీసుకునే 'సోమవారం నిర్ణయం' రాష్ట్రంలోని వేలమంది హోటల్ కార్మికులు, వినియోగదారులపై ప్రభావం చూపనుంది.

# నేడు జనసేన ఆవిర్భావ దినోత్సవం

## అల్లూరి జిల్లా గిరిజనలతో నేడు పవన్ భేటీ



**అమరావతి (తెలుగోడు), మార్చి 13 :**

మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ శ్రేణులు వేడుకలకు సిద్ధమయ్యారు. అయితే, ఈ ఏడాది పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని గిరిపుత్రుల మధ్య జరుపుకోవాలని పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గంలోని నందిగరువు గ్రామంలో పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. ఈ పర్యటనలో మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొంటారు. గిరిజనుల కష్టసుఖాలను తెలుసుకుంటూనే, వారి మధ్యే పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించనున్నారు. తొలుత ఓనూరు జంక్షన్ వద్ద జనసేన జెండాను పవన్ కళ్యాణ్ ఆవిష్కరిస్తారు. అనంతరం 'పీఎం జన్ మన్' (ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్) పథకం కింద నిర్మించిన రోడ్లను ఆయన స్వయంగా పరిశీలిస్తారు. ఓనూరు జంక్షన్ నుంచి నందిగరువు వరకు నిర్మించిన 2.4 కి.మీ రహదారిని కాలి నడకన ప్రయాణిస్తూ పనుల నాణ్యతను తనిఖీ చేస్తారు. తర్వాత నిర్మాణం పూర్తయిన రహదారులను గిరిజనుల సమక్షంలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత నందిగరువు గ్రామ ప్రజలతో పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా భేటీ అవుతారు. వారి సమస్యలను అడిగి తెలుసుకునేందుకు 'మాటా-మంతి' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పర్యటన చివరలో గిరిజనులతో కలిసి పవన్ కళ్యాణ్ మధ్యాహ్న భోజనం చేస్తారు. అధ్యక్షుడి పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాల్లో జనసైనికులు సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే పార్టీ ప్రధాన లక్ష్యమని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# రష్యా నుంచి చమురు కొనుగోళ్లు

## భారత్‌కు అనమతించిన అమెరికా వాణిజ్య శాఖ
## ఇంధన సంక్షోభానికి తెరదించే యత్నంగా వెల్లడి

**వాషింగ్టన్ (తెలుగోడు), మార్చి 13 :**

ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికాల ఉద్రిక్తతల నేపథ్యంలో తీవ్ర ఇంధన సంక్షోభం ఎదుర్కొంటున్న వేళ ప్రపంచ దేశాలకు కాస్త ఉపశమనం లభించింది. రష్యా చమురు కొనుగోలుకు స్వల్పకాలికంగా అనుమతినిస్తూ అమెరికా ఉత్తర్వులు జారీ చేసింది. సముద్రంలో నిలిచిపోయిన చమురును కొనుగోలు చేసేందుకు ఏప్రిల్ 11 వరకు అవకాశం కల్పించింది. ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్లో నెలకొన్న అనిశ్చితిని తొలగించేందుకు అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుడికి భారంగా మారుతున్న తరణంలో గ్లోబల్ ఎనర్జీ మార్కెట్‌లో స్థిరత్వాన్ని తీసుకు రావడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్టు అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 'ప్రపంచ ఇంధన మార్కెట్‌లో స్థిరత్వాన్ని పెంపొందించడం, ధరలను అదుపులో ఉంచేందుకే ట్రంప్ ఈ నిర్ణయాత్మక చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతానికి సముద్రంలో నిలిచిపోయిన చమురు రవాణాకు మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయి' అని బెసెంట్ స్పష్టం చేశారు. రష్యాపై ఆంక్షలు అమల్లో ఉన్నప్పటి కీ అమెరికా తాత్కాలిక సడలింపులతో పుతిన్ ప్రభుత్వానికి పెద్దగా ఆర్థిక ప్రయోజనం ఉండదని బెసెంట్ అన్నారు. రష్యాకు వచ్చే ఆదాయంలో అధిక భాగం చమురు వెలికితీసే సమయంలోనే పన్నుల రూపంలో అందుతుందని, ఇప్పుడు రవాణాలో ఉన్న చమురు అమ్మకం వల్ల వారికి అదనపు ప్రయోజనమేమీ ఉండదని ఆయన వివరించారు. ఈ నిర్ణయం వల్ల స్వల్పకాలికంగా ధరలు పెరిగినా.. దీర్ఘకాలంలో అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఇది ఎంతో మేలుచేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే.. తాజా సడలింపులతో మార్చి 12 నాటికి నౌకల్లో లోడ్ అయిన రష్యా ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులను ఏప్రిల్ 11 వరకు విక్రయించుకోవచ్చు. గతంలో అమెరికా ఆంక్షలు విధించిన రష్యన్ సంస్థల నుంచి ఉత్పత్తైన చమురును కూడా ఇప్పుడు కొనుగోలు చేసుకోవచ్చు. ఇకపోతే ప్రపంచ దేశాల్లో ఇంధన సంక్షోభం తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో భారత్‌కు ఇరాన్ ఉపశమనం కలిగించింది. భారతీయ ట్యాంకర్లను హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లేందుకు అనుమతించింది. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రమణ్యం జైశంకర్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ మధ్య జరిగిన చర్చల అనంతరం.. భారత జెండాలు కలిగిన నౌకలకు టెహ్రాన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ పరిణామంతో అమెరికా, ఇజ్రాయెల్, ఐరోపా దేశాలకు చెందిన నౌకలు ఆంక్షలు ఎదుర్కుంటున్నప్పటికీ.. పుష్పక్, పరిమళ్ అనే రెండు భారతీయ ట్యాంకర్లు వ్యూహాత్మకంగా హోర్ముజ్ జలసంధిని దాటినట్టు పేర్కొన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ ప్రయోజనాలకు సంబంధంలేని నౌకలకు మాత్రం ఆంక్షల నుంచి సడలింపునిచ్చింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభమైన తర్వాత తొలిసారిగా భారతీయ నౌకలు జలమార్గం గుండా సురక్షితంగా ప్రయాణించడం విశేషం.

# పయ్యావుల ఆర్థిక మంత్రి కాదు అప్పుల మంత్రి

(మొదటి పేజి (తరువాయి)

కేవలం లక్ష కోట్లేనని చెప్పడం పచ్చి అబద్ధమని ఆరోపించారు. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ద్వారా అధికారికంగా అప్పులపై డాక్యుమెంట్ విడుదల చేయాలని కోరుతూ వారం రోజులు గడువు ఇస్తున్నామని చెప్పారు. కాగ్ నివేదికలను చూసినా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో స్పష్టంగా తెలుస్తుందని అన్నారు. హెరిటేజ్ డెయిరీకి ట్రైలర్ మేడ్ ఇన్సెంటివ్స్ ఇవ్వడం సరైంది కాదని పేర్ని నాని విమర్శించారు. రూ.200 కోట్లతో అభివృద్ధి చేస్తామని చెప్పి కేవలం 35 మందికే ఉద్యోగాలు ఇస్తామని చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. గతంలో టీటీడీ కోసం హెరిటేజ్ నుంచి పాలపొడి కొనుగోలు చేశారని గుర్తుచేశారు. ఆలయాలకు హెరిటేజ్ ఉత్పత్తులు సరఫరా చేయలేదని చెప్పిన చంద్రబాబు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందాపూర్-హెరిటేజ్, సంగం-వైష్ణవి మధ్య ఉన్న సంబంధాలపై కూడా ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరారు. బీఆర్ నాయుడుకు టీటీడీ ఛైర్మన్ పదవి ఎలా ఇచ్చారో చెప్పాలని పేర్ని నాని ప్రశ్నించారు. హెరిటేజ్ షేర్లు పడిపోతున్నాయని వీడియోలు బయటకు వస్తున్నాయని అన్నారు. అక్రమ సంబంధాల ఆరోపణలు ఉన్న వ్యక్తికి అంత పెద్ద బాధ్యత ఇవ్వడం సరైనదేనా అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్టళ్లలో పిల్లలకు సరైన భోజనం అందడం లేదని పేర్ని నాని అన్నారు. అనేక చోట్ల సమస్యలు ఉన్నప్పటికీ మంత్రి లోకేష్ పట్టించుకోవడం లేదని విమర్శించారు. మైలవరం తారకరామ పాఠశాలలో భోజనం సమస్యపై పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. ప్రత్యేక విమానాల్లో విదేశాలకు వెళ్లి క్రికెట్ చూడడానికి సమయం ఉండి, పిల్లల సమస్యలు చూడటానికి సమయం లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా మంత్రి లోకేష్ తన పదవిని వేరే వారికి అప్పగిస్తే మంచిదని సూచించారు.

# ఇరాన్ వ్యూహాత్మక అడుగులు

## అమెరికాపై పట్టుకు వేగంగా కదులుతున్న పావులు
## గల్ఫ్ దేశాలకు ప్రాణసంకటంగా ఇరాన్ దాడులు

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), మార్చి 13 :**

అమెరికా, ఇజ్రాయిల్ కలిసి చేస్తున్న యుద్ధంతో ఇప్పుడు ప్రపంచం యావత్తూ అతలాకుతలం అవుతోంది. ప్రధానంగా ఇంధన సంక్షోభంలోకి నెట్టబడ్డాయి. ఈ యుద్ధం నుంచి వెన్నక్కి తగ్గలేక, ముందుకు వెళ్లలేక గింజుకుంటున్నాయి. ఈ యుద్ధంతో ఇజ్రాయిల్ పెద్దగా నష్టపోకున్నా, అమెరికా మాత్రం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. అలాగే ఇరాన్‌ను దెబ్బతీయాలన్న లక్ష్యం నెరవేరలేదు. అంతేగాకుండా ప్రజల మద్దతుతో ఇరాన్ మరింత బలంగా దాడులను తిప్పికొట్టడానికి సిద్ధం అవుతోంది. ఇది ఓ రకంగా అమెరికాకు పెద్ద నష్టం కానుంది. రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేసి కాళ్లూచేతులు కాల్చుకుంటోంది. ఇప్పుడు అమెరికాదీ అదే పరిస్థితి. ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ ప్రస్తుత హెచ్చరికలు అమెరికాకు గుణపాఠం కావాలి. అమెరికా, ఇజ్రాయెల్... ఇరాన్‌ల మధ్య యుద్ధం తీవ్రస్థాయి ప్రాదేశిక రాజకీయ సంక్షోభంగా మారింది. ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకూ, సముద్ర రవాణా మార్గాలకూ, అంతర్జాతీయ ఇంధన మార్కెట్లకూ విస్తరించడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధ వద్ద ఇరాన్ పట్టుతో ప్రపంచ దేశాలకు గమ్యం లేకుండా పోయింది. ఈ పరిస్థితిని అమెరికా అర్థం చేసుకునే స్థితిలో లేదు. ఇరాన్ అధినాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీని అమెరికా, ఇజ్రాయెల్‌లు హతమార్చడం ద్వారా ప్రత్యర్థి దేశపు బలాన్ని అంచనా వేయలేక పోయారు. అధినేతను తొలగిస్తే ఆ దేశాన్ని లొంగదీసుకోవాలన్న ఎత్తుగడలు దెబ్బతిన్నాయి. తమ అధినాయకుడి మరణం లేదా బలిదానం షియా వర్గాన్ని మరింత భీకర ప్రతిఘటనకు పురిగొల్పుతుంది. తమ అధినేత మరణం ప్రజల్లో ప్రతీకారేచ్ఛను పెంచుతుంది. దేశాన్ని బలహీనపరచే బదులు ప్రభుత్వానికి ప్రజల మద్దతును మరింత విస్తృతం చేస్తుంది. సైనిక దాడుల్లో సాధారణ పౌరులు మరణించడం ద్వారా అమెరికా తలనొప్పులు తెచ్చుకుంది. పలుప్రాంతాల్లో ప్రజాగ్రహాన్ని పెంచుతోంది. బాధితుల వివరాలు సామాజిక మాధ్యమాల్లో, పత్రికలూ టీవీ ఛానళ్లలో వేగంగా ప్రసారమవుతూ అంతర్జాతీయ ప్రజాభిప్రాయాన్నీ, దౌత్య సంబంధాలనూ ప్రభావితం చేస్తున్నాయి. మరోవైపు, తనపై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడికి సహకరించిన ఇతర గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. ఖతార్, బహ్రెయిన్, కువైట్ తదితరాలపైనా... ముఖ్యంగా అక్కడి అమెరికా సైనిక స్థావరాలపైనా డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. ఇరాన్ నేరుగా అమెరికా భూభాగంపై దాడి చేయలేక పోవచ్చు కానీ, పశ్చిమాసియాలోని అమెరికా సైనిక వసతులను కకావికలం చేయగలదు. అందుకనే గల్ఫ్ దేశాలు ఇప్పుడు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఇలా జరుగుతందని అమెరికా ఊహించకపోవడం కూడా యుద్ధ వైఫల్యంగానే భావించాలి. ఓ రకంగా ఇరాన్ తెలివిగా అమెరికాను దెబ్బతీస్తోంది. అనేక గల్ఫ్ దేశాలు తమ విధానాలకు అనుగుణంగా అగ్రరాజ్య స్థావరాలకు ఆతిథ్యమిస్తున్నాయి. ఈ స్థావరాలు పశ్చిమాసియా అంతటా నిఘా కార్యకలాపాలు, నౌకాదళ మోహరింపులు, యుద్ధ విమానాల ప్రయాణాలకు వీలుకల్పిస్తున్నాయి. ప్రస్తుత యుద్ధంలో ఈ స్థావరాలపై ఇరాన్ గురిపెట్టడం ద్వారా అమెరికాను దెబ్బ కొట్టడంలో కృతకృత్యమయ్యిందనే చెప్పాలి. అందుకే ఇరాన్‌పై దాడి ద్వారా అమెరికా సాధించింది సున్నాయే కాక, ఈ యుద్ధంలో విజేత ఇరాన్ అనే చెప్పాలి. ఈ క్రమంలో తటస్థంగా ఉండాలని భావించిన దేశాలు కూడా ఇప్పుడు యుద్ధంలో ఇరుక్కుపోయే పరిస్థితి ఏర్పడింది. ఇంధన సరఫరా గొలుసులకు కేంద్రమైన పశ్చిమాసియా మొదటి నుంచీ అగ్రరాజ్యాల పోటీకి వేదికగా ఉంది. రష్యా, చైనాలకు ఇరాన్‌తో వ్యూహాత్మక సంబంధాలున్నాయి. అవి నేరుగా జోక్యం చేసుకోకున్నా- దౌత్య, ఆర్థిక మద్దతుతో ప్రభావితం చేస్తున్నాయి.

# ఘోర రోడ్డు ప్రమాదం

## టూరిస్ట్ బోల్తాపడి నలుగురు ప్రయాణికుల మృతి
## క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు



**నిజామాబాద్ (తెలుగోడు), మార్చి 13 :**

నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇందల్వాయి మండలంలోని గన్నారం శివారులో ఉన్న బ్రహ్మంగారి ఆలయం సమీపంలో 44వ జాతీయ రహదారిపై టూరిస్ట్ బస్సు అర్ధరాత్రి 2 గంటల సమయంలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందగా.. పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. హుటాహుటిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... టూరిస్ట్ బస్సు వేగంగా ప్రయాణిస్తుండగా.. డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం తో బస్సు ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ప్రమాదం గన్నారం గ్రామ శివారులోని బ్రహ్మంగారి ఆలయం దగ్గర చోటుచేసుకుంది. ఈ ఘటన జరిగిన సమయంలో బస్సులో 36 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ బస్సు హైదరాబాద్ నుంచి నాగ్‌పుర్ వెళ్తుంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు గాయపడిన వారిని బయటకు తీసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, అత్యవసర సేవలకు సమాచారం అందించారు. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. బస్సు బోల్తా పడిన సమయంలో తీవ్ర గాయాల కారణంగా వారు మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ఈ ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రమాదంలో పలువురు ప్రయాణికులు గాయపడగా వారిని స్థానికుల సహాయంతో సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ఇతర పెద్ద ఆస్పత్రులకు తరలించినట్లు సమాచారం. వైద్యులు గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. బస్సులో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు రెస్క్యూ బృందాలు శ్రమించాయి. ఈ ఘటనతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ జాం అయింది. అనంతరం ట్రాఫిక్‌ను క్లియర్ చేసి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవర్ నిర్లక్ష్యం, ఇతర సాంకేతిక కారణాల వల్ల ప్రమాదం జరిగిందా అనే కోణంలో విచారణ చేస్తున్నారు.

# అసోంలో రూ.4,500 కోట్ల ప్రాజెక్టులు ప్రారంభించిన మోడీ

(మొదటి పేజి (తరువాయి)

అన్నారు. ఈ సందర్భంగా కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, గౌహతి-న్యూ జల్‌పాయ్‌గురి ఎక్స్‌ప్రెస్‌లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ వివిధ గ్రూపుల మధ్య అసంతృప్తిని పెంచితే, శాంతి కోసం బీజేపీ పాటుపడిందని, బోడో పీస్ ఒప్పందంపై సంతకం చేసి అన్ని ప్రధాన సంస్థలు, గ్రూపులను ఏకతాటిపైకి తెచ్చిందని చెప్పారు. అస్సాంలో చొరబాటుదారులను కాంగ్రెస్ ప్రోత్సహించిందని, గిరిజనుల భూములను అక్రమంగా చొరబాటుదారులకు కట్టబెట్టిందని మోదీ విమర్శించారు. అయితే గిరిజనుల భూములు వారికే తిరిగి ఇప్పించేందుకు ముఖ్యమంత్రి శర్మ అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. దీనికి ముందు, అస్సాంలో రెండ్రోజుల పర్యటన కోసం గౌహతి వచ్చిన మోదీకి రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ, పలువురు రాష్ట్ర మంత్రులు, సీనియర్ అధికారులు సాదర స్వాగతం పలికారు.



సరస్వతీ పూజలో విద్యార్థినీ విద్యార్థులతో సీఈఓ సంతోష్ రెడ్డి.

## విద్యలో రాణిస్తేనే భవిష్యత్తు

### పరీక్షలో ఉత్తమ ఫలితాలని సాధించండి..

### పది' విద్యార్థులకు ఉద్బోధ.. సీఈఓ సంతోష్ రెడ్డి..

**పామిడి (తెలుగోడు), మార్చి 13 :**
విద్యలో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అందువల్ల విద్యార్థులు ఒక ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు సాగాలని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల సీఈఓ సంతోష్ రెడ్డి విద్యార్థులకు ఉద్బోదించారు. పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో శుక్రవారం సరస్వతీ పూజను నిర్వహించి జరగబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాదించాలంటూ 'పది" విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేశారు. ఈసందర్బంగా సీఈఓ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ చదువే అన్నింటికీ మూలం అని చదువు లేకపోతే బ్రతుకులన్నీ సున్నాగానే మిగిలిపోతాయని తెలిపారు. క్రమశిక్షణతో విద్యను ఆలకించినప్పుడే విద్యార్థుల భవిష్యత్తు బంగారు మాయం అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రమణారెడ్డి, ఉపాద్యాయ బృందం 'పది" విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కవయిత్రి మొల్ల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పెన్షనర్లు

## కవయిత్రి మొల్ల 586వ జయంతి వేడుకలు

**పామిడి (తెలుగోడు), మార్చి 13 :**
గుత్తి పెన్షన్ భవనంలో తెలుగు మహిళా కవయిత్రి మొల్ల 586వ జయంతి కార్యక్రమం కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, సెక్రెటరీ రామ్ మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కుమ్మర మొల్ల చిత్ర పటానికి డాక్టర్ కృష్ణ గోపాల్ రెడ్డి, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు పూల మాల వేసి నివాళులర్పించారు. డాక్టర్ కృష్ణ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈమె కడపజిల్లా ,గోపవరం మండలం గోపవరం గ్రామానికి చెందిన వారు. ఈమె శ్రీ కృష్ణ దేవరాయలు సమయం వారని తెలుస్తోంది. ఒకనాడు మొల్ల ఆవూరి దేవదాసి రంగ నాయకి అనే ఆమెను కలవగా ,ఆమె మొల్లకు గోదాదేవి విష్ణు వుల కళ్యాణ గాథను వివరించింది. అప్పటి నుండి మొల్ల దైవ భక్తి లో నిమగ్నం అవుతూ ఉన్నది. మొల్ల రామాయణం ఆరు కాండాలతో ,138 పద్యాలతో వున్నది. ఈ కావ్యాన్ని కేవలం ఐదు రోజుల లో ఆమె రాసిందని జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, డాక్టర్ కృష్ణ గోపాల్ రెడ్డి, సెక్రెటరీ రామ్ మోహన్,ఫక్రుద్దీన్, నారాయణ రెడ్డి, చెన్నారెడ్డి, లక్ష్మీ నారాయణ రెడ్డి, వేణుగోపాల్, డేనియల్, నారాయణ శెట్టి,ఓబులేసు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న డాక్టర్ ఎల్లప్ప, టిడిపి నాయకులు

## ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ

**గుత్తి (తెలుగోడు), మార్చి 13 :**
గుత్తి పట్టణంలోని ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో శుక్రవారం గర్భిణీలకు ఉచితంగా పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి ప్రభుత్వాసుపత్రిలో ప్రతి శుక్రవారం గర్భిణీలకు పౌష్టికారం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగానే శుక్రవారం జరిగిన కార్యక్రమంలో టిడిపి నాయకులు కోనంకి నాగేశ్వరరావు, కోనంకి కృష్ణ సామాజిక సేవా కార్యకర్త జానకిరామ్ ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్లప్ప హాజరయ్యారు. వేరు వేరు ప్రాంతాల నుండి వచ్చే గర్భిణీలకు పౌష్టికార పంపిణీ చేయడం అభినందనీయమని ప్రభుత్వాసుపత్రి వైద్యులు డాక్టర్ ఎల్లప్ప కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుత్తికోట ఉత్సవాల నిర్వహణలో మంత్రి ఫోటో లేకపోవడం అమానుషం

**గుత్తి (తెలుగోడు), మార్చి 13 :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గుత్తి కోట ఉత్సవాల నిర్వహణలో బిజెపి నేత రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్‌యాదవ్ ఫోటో లేకపోవటం అమానుషమని గుత్తి మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్సవాలు జరుగుతున్న స్థానిక ఫుట్బాల్ గ్రౌండ్ చేరుకున్న బిజెపి నాయకులు వెంకప్ప తో పాటు పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ జిల్లా అధికారులు జిల్లా వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్‌యాదవ్ ఫోటో లేకుండా జిల్లా అధికారులు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఇది ప్రోటోకాల్ నిబంధనలకు విరుద్ధమని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాల్లో వైద్యారోగ్య శాఖ మంత్రి ఫోటోలు వినియోగించకుండా కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంత వరకు సమంజసమని వారు నిలదీశారు. అధికారులు ఇప్పటికైనా జరిగిన తప్పిదాన్ని సరిచేసి జిల్లా మంత్రి ఫోటోలను వినియోగించాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సివస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకులు

## ఘనంగా గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల 25వ వార్షికోత్సవం

**గుత్తి (తెలుగోడు), మార్చి 13 :**
గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల 25వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా , ఉత్సాహభరితంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల స్థాపకులు దివంగత నేత వి.కె. సుధీర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం ద్వారా ప్రారంభించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా దీపప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా కళాశాల ప్రతినిధులు ప్రసంగిస్తూ గత 25 సంవత్సరాలలో కళాశాల సాధించిన విజయాలు మరియు అభివృద్ధిని గుర్తుచేశారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా హైదరాబాద్ కు చెందిన ప్రముఖ గాయకుడు ప్రవీణ్ బృందం తమ అద్భుతమైన సంగీత ప్రదర్శనతో





డాన్సు వేస్తున్న ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు





కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కళాశాల యాజమాన్యం

విద్యార్థులను మంత్రముగ్ధులను చేశారు. వారు పాడిన పాటలు సభలో ఉన్న అందరినీ అలరించాయి. ఈ సంగీత కార్యక్రమాన్ని విద్యార్థులు ఎంతో ఆనందంగా ఉల్లాసంగా చిందులు వేశారు, అలాగే విద్యార్థులు చేసిన డ్యాన్సులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, డైరెక్టర్ శ్రీవాణి, ఎండి రఘునాథరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ నమ్రత, ఏఓ ఇంతియాజ్ బాషా, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఐనాయతుల్ల, మరియు అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## గుత్తికోట ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన

### జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్. .

**గుత్తి (తెలుగోడు), మార్చి 13 :**
గుత్తి మండల కేంద్రంలో రెండు రోజులపాటు జరగనున్న గుత్తి కోట ఉత్సవాల ఏర్పాట్లను శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పరిశీలించారు. గుత్తి కోట ప్రాస్యస్త్యాన్ని ప్రజలకు వివరించడానికి చరిత్ర పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి జిల్లా యంత్రాంగం గుత్తి కోట ఉత్సవాలను శని ఆదివారాల్లో నిర్వహించడానికి ఏర్పాటు చేస్తుంది. ఉత్సవలన విజయవంతం చేయడంలో భాగంగా ఇప్పటికే జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ అక్కడ చేరుకొని సభా వేదిక ఏర్పాటు ఎవరెవరు ఎక్కడెక్కడ ఆసీనులు కావాలి ప్రోటోకాల్ సమస్యలు తలెత్తకుండా ఏ ఏ శాఖ అధికారులు ఏ పనులు చేయాలి అన్న అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీవో



గుత్తికోట ఉత్సవాలు ఏర్పాట్లను పరిశీలిస్తూ అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్

శ్రీనివాసులు గుత్తి తహసీల్దారు పుణ్యవతి మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా ఎంపీడీవో ప్రభాకర్ తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ పునర్నిర్మాణం

**యాడికి (తెలుగోడు), మార్చి 13 :**
యాడికి మండల పరిధిలోని కమలపాడు పంచాయతీ చింతలయపల్లి గ్రామ సమీపంలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి దేవస్థానంలో ధ్వజస్తంభ పునర్నిర్మాణం ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పంచ వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ



శ్రీ కొత్త వెంకటరమణ స్వామి ఆలయంలో గోమాత పూజ నిర్వహిస్తున్న దృశ్యం



ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన దృశ్యం

గణపతి పూజ, గోపూజ, స్వస్తి పుణ్య వాచనము, మాతృకా పూజ , పంచగవ్య మేళనం, రుత్వికరణ, రక్షాబంధనం, కలశ పూజ, మహా మంగళహారతి నిర్వహించారు. ఉదయము అల్పాహారం, మధ్యాహ్నం విందు భోజనం, రాత్రికి భోజనాలు ఏర్పాటు చేశామని ఆలయ అభివృద్ధి కమిటీ గంగవరం ఫ్యామిలీ తెలియజేశారు . టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆది నారాయణ యాదవ్, టిడిపి నాయకుడు స్వామివారిని

## బెల్లం టీ కైఫ్ ప్రారంభం

### టిడిపి నాయకుడు చవ్వా గోపాల్ రెడ్డి..

**యాడికి (తెలుగోడు), మార్చి 13 :**
యాడికి మండల కేంద్రంలోని గుత్తి రోడ్డులో శుక్రవారం నూతనంగా



చవ్వా గోపాల్ రెడ్డిని సన్మానిస్తున్న కేఫ్ యజమానులు



బెల్లం టీ కేఫ్‌ను ప్రారంభిస్తున్న టిడిపి నాయకుడు చవ్వా గోపాల్ రెడ్డి

ఏర్పాటుచేసిన బెల్లం టీ కేఫ్ ను టిడిపి నాయకుడు క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి బెల్లం టీ కేఫ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఫ్ యజమానులు చవ్వా గోపాల్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఆయన వెంట గండికోట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం

### ఎంపీపీ భోగాతి, ఎంపిడిఓ తేజోష్ణ ..

**పామిడి (తెలుగోడు), మార్చి 13 :**
మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని ఎంపీపీ భోగాతి మురళీమోహన్ రెడ్డి, ఎంపిడిఓ తేజోష్ణ పిలుపునిచ్చారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ భోగాతి మురళీమోహన్ రెడ్డి అద్యక్షతన ఎంపిడిఓ తేజోష్ణ ఆద్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయం సాధించటం ద్వారనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అందువల్ల అభివృద్ధే అందరి లక్ష్యం కావాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు





సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ తేజోష్ణ

తమ తమ శాఖల్లో జరిగిన జరుగబోవు అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలకు సమాదానం ఇచ్చారు. ఈసమావేశంలో తహశీల్దార్ షర్మిల, డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమానాయుడు, పశువైద్యాధికారిణి డాక్టర్ ఉషాకిరణ్, ఏపీఓ ఆదినారాయణమ్మ, హౌసింగ్ ఏఈ మారుతీ, ఐకేపీ ఏపీఎం నల్లప్ప, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ తిరుపాల్ నాయక్, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన అధికారులు , ప్రజాప్రతినిధులు



టీబీ రోగులకు పోషకాహారం అందిస్తున్న అధ్యక్షుల డాక్టర్ సాయి సుమత్ రెడ్డి. డిపిఎమ్ఓ రామచంద్ర

## టీబీ రోగులకు పోషకాహారం పంపిణీ

**యాడికి (తెలుగోడు), మార్చి 13 :**
యాడికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి అధర్యంలో 16 మంది టీబీ రోగులకు పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీబీ సూపర్వైజర్ సునీల్ మాట్లాడుతూ టీబీ రోగం సోకిన వారికి ప్రభుత్వం నెలకు 1000 రూపాయలు ఇస్తుందన్నారు. అదానీ గ్రూపు తరపున సి ఎస్ ఆర్ రామరాజు సమక్షంలో పౌష్టికాహరం అందించారు. రోగులు క్రమం తప్పకుండా మాత్రలు వేసుకొని టిబిని జయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ రామచంద్ర , కుష్టు వ్యాధి, క్షయవ్యాధి నోడల్ అధికారి రాంప్రసాద్, సిహెచ్ఓ జుబేధ, పీహెచ్ఎన్ శోభా సూపర్వైజర్ రాం ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఆర్థిక చేయూతనివ్వండి

**యాడికి (తెలుగోడు), మార్చి 13 :**
యాడికి మండల కేంద్రంలోని గుత్తి రోడ్డులోనిర్మాణంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి మల్లేశ్వర స్వామి ఆలయానికి ఆర్థిక చేయూతనందించాలని ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఓ ప్రకటన తెలిపారు. యాడికి కూరగాయల నేతి బొట్టు రంగప్ప పొలంలో ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. భక్తులు చందాల రూపంలో విరాళాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.



నిర్మాణంలో ఉన్న ఆలయం పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



## గుత్తి కోట ఉత్సవాలకు తరలిరండి

### డిప్యూటీ ఎంపీటీవో శశికళ..

**యాడికి (తెలుగోడు), మార్చి 13 :**
ఈనెల 14, 15వ తేదీలలో నిర్వహించే గుత్తి కోట ఉత్సవాల కుయాడికి మండలం నుండి ప్రజలు తరలి రావాలని డిప్యూటీ ఎంపీడీవో శశికళ కోరారు. శుక్రవారం సాయంత్రం గుత్తి కోట ఉత్సవాలు - 2026 నిర్వహణపై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు డిప్యూటీ ఎంపీటీవో శశికళ మాట్లాడుతూ శని, ఆదివారం గుత్తి కోట ఉత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు. గుత్తి కోట ఉత్సవాలలో యాడికి మండల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పురాతన రాతి కట్టడాలు, నాటి రాజుల చరిత్ర గురించి తెలుసుకోవచ్చని డిప్యూటీ ఎంపీటీవో శశికళ తెలిపారు.

## మొక్కజొన్న పంటకు నిప్పు

**తాడిపత్రి (తెలుగోడు), మార్చి 13 :**
పెద్దపప్పూరు మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన రైతు శివ నారాయణ రెడ్డికి చెందిన మొక్కజొన్న పంటకు శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. ఈ మంటల్లో సుమారు ఒకటిన్నర ఎకరాల్లో సాగుచేసిన మొక్కజొన్న కాలిపోయి, రైతు కష్టం బూడిద పాలయింది. పంట చేతికి వచ్చే సమయంలో ఇలా జరగడంతో బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



కాలిపోతున్న మొక్కజొన్న పంట



మృతుడు చంద్రప్ప

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

**అగళి (తెలుగోడు), మార్చి 13 :**
రొళ్ళ మండల పరిధిలోని కొడగార్లగుట్ట గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి అగళి మండల వాసి మరణించాడు.అగళి మండలం కురసాంగనపల్లి గ్రామానికి చెందిన చంద్రప్ప(50) అనే వ్యక్తి శుక్రవారం కంటి చికిత్స కోసం నీలకంఠాపురం గ్రామంలో ఉన్న కంటి ఆసుపత్రికి తన ద్విచక్ర వాహనంలో వెళుతున్న సందర్భంలో కొడగారిగుట్ట గ్రామ సమీపంలో కుక్క అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కిందపడ్డాడు.వెంటనే స్థానికులు గమనించి 1033 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని తలకి బలమైన దెబ్బలు తగలడంతో అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రొళ్ళ ఎస్సై గౌతమి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. చంద్రప్పకు భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.

## పాడి ఆవు అపహరణ

### రైతు కుటుంబం ఆవేదన

**బత్తలపల్లి (తెలుగోడు), మార్చి 13 :**
పశుపోషణపై ఆధారపడి జీవిస్తున్న ఓ రైతు కుటుంబానికి గుర్తుతెలియని వ్యక్తులు కోలుకోలేని దెబ్బ తీశారు. దాదాపు రూ.80 వేల విలువైన జెర్సీ పాడి ఆవును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోవడంతో ఆ కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది.ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని తాడిపత్రి రోడ్డులో శివాలయం సమీపంలో నివసిస్తున్న బిల్లే సూర్యనారాయణ అనే రైతు తన స్థలంలో పశువుల పాక ఏర్పాటు చేసుకొని రెండు జెర్సీ ఆవులను పెంచుకుంటున్నారు. వాటి ద్వారా వచ్చే పాల ఆదాయంతోనే కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఎప్పటిలాగే బుధవారం రాత్రి ఆవులను పాకలో కట్టేసి ఇంటికి వెళ్లారు.అయితే గురువారం తెల్లవారుజామున పాలు పితికేందుకు పాక వద్దకు వెళ్లిన సూర్యనారాయణకు ఒక ఆవు కనిపించకపోవడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే చుట్టుపక్కల ప్రాంతాల్లో, సమీప పొలాల్లో వెతికినా ఎలాంటి ఆచూకీ లభించలేదు. కనిపించకుండా పోయిన ఆ పాడి ఆవు రోజుకు సుమారు 15 లీటర్ల పాలు ఇస్తుందని, అదే తమ కుటుంబానికి ప్రధాన జీవనాధారమని బాధితుడు బిల్లే సూర్యనారాయణ తెలిపారు.దాదాపు రూ.80 వేల విలువ చేసే ఆవు పోవడంతో తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాడి ఆవును అపహరించినట్లు అనుమానిస్తూ బాధితుడు పోలీసులకు ఫిర్యాదు ఫిర్యాదు చేశాడు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తాడిపత్రి రోడ్డుకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లోని సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలిస్తూ అనుమానితుల కదలికలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చంద్రశేఖర్

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

**రొళ్ల (తెలుగోడు), మార్చి 13 :**
మండల పరిధిలోని కొడగార్లగుట్ట గ్రామంలో జాతీయ రహదారి పై ద్విచక్ర వాహనం అదుపు తప్పి చంద్రశేఖర్ అనే వ్యక్తి మృతి చెందారు. వివరాల్లోకి వెళితే అగళి మండలం కురసంగనపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ (60) అనే వ్యక్తి శుక్రవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో నీలకంఠాపురం గ్రామంలో ఉన్న కంటి ఆసుపత్రికి చికిత్స కోసం తన ద్విచక్ర వాహనంలో వెలుతున్న సందర్భంలో కొడగారిగుట్ట గ్రామంలో ఆకస్మాత్తుగా కుక్క అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కిందపడ్డాడు. దీంతో చంద్రశేఖర్‌కు తలకు బలమైన గాయాలు కావడంతో స్థానికులు గమనించి 1033 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రథమ చికిత్స అందెలోపు మృతి చెందినట్లు గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు స్థానిక ఎస్సై గౌతమి కేసు దర్యాప్తు చేశారు.

## ఆటో ఢీకొని వృద్ధురాలి మృతి

**గుడిబండ (తెలుగోడు), మార్చి 13 :**
మండల పరిధిలోని కేకాతి గ్రామానికి చెందిన రంగమ్మ(67) అనే వృద్ధురాలు ఆటో ఢీకొని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి ఎస్సై రాజాకుల్లయప్ప తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన రంగమ్మ ప్రతినిత్య దైవ దర్శనం చేసుకుంటూ తన గ్రామానికి వెళుతున్న సందర్భంగా అటు నుండి మైన గానపల్లి గ్రామం చెందిన హనుమంతు అజగ్రత్తగా ఆటో నడుపుకుంటూ వస్తున్న క్రమంలో ఎనుము అడ్డురావడంతో ఆటో రంగమ్మ ను ఢీ కొట్టింది. దీంతో ఆమెకు తీవ్రమైన తలకు గాయం కావడంతో వెంటనే హిందూపురం



ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందిస్తుండగా ఆమె మృతి చెందింది. మృతురాలి కుమారుడు నరసింహమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.





కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

# రైతన్నలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం

### రైతుల ఖాతాలో 25.34 కోట్ల పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధులు జమ.. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల ..

**అమరాపురం (తెలుగోడు), మార్చి 13 :**
మడకశిర నియోజకవర్గంలోని రైతు సోదరుల పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ మూడవ విడత నిధుల చెక్కు విడుదల కార్యక్రమం అమరాపురం మండలం వి అగ్రహారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీగుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గంలో మొత్తం 43,300 మంది రైతులకు 2025 -2026 సం మూడవ విడత 25.34 కోట్ల రూపాయల నిధులు ప్రతి రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు ఇచ్చిన హామీల మేరకు అన్నదాత సుఖీభవ పీఎం కిషన్ నిధులు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా రైతుల ఖాతాలో జమ చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీలో భాగంగా అన్ని కార్యక్రమాలు నెరవేరుస్తున్నారన్నారు. ఈనెల 16 తేదీ నుంచి హంద్రీనీవా జలాలు అమరాపురం చెరువుకు తరలిస్తామన్నారు.



ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజులో మాట్లాడుతున్న సింగిల్ విండో అధ్యక్షులు ఎన్ గణేష్

జరుగుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్రవక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి వి. అగ్రహారం సర్పంచ్ ధనుంజయ, జిల్లా ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తి, సింగిల్ విండో అధ్యక్షులు ఎన్ గణేష్ ,మండల కన్వీనర్లు దేవగానపల్లి కృష్ణమూర్తి , క్లస్టర్ ఇన్చార్జులు నాగరాజు, నవీన్, కృష్ణమూర్తి, తెలుగు యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, డీలర్ర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు హనుమంతు, మాజీ కన్వీనర్స్ శివ రుద్రప్ప వీరప సముద్రం మంజునాథ్, అన్ని అనుబంధ సంఘాల నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



కార్యక్రమంలో పాల్గొన్న రైతులు





కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి , మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప

# రైతన్నల సంక్షేమమే కూటమి లక్ష్యం

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి..

**బుక్కపట్నం (తెలుగోడు), మార్చి 13 :**
రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. బుక్కపట్నం మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ మూడో విడత నిధుల జమ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర-- రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతులకు రూ.6,600 కోట్లు మూడు విడతలుగా జమ చేసినట్లు చెప్పారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 44,348 మంది రైతులకు రూ.26.10 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు.
సత్యసాయి జిల్లాలో 2,65,040 మంది రైతులకు రూ.155.26 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను ప్రవేశపెడుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. డ్రోన్లు, డ్రిప్, స్ప్రింక్లర్ వంటి వ్యవసాయ పరికరాలను రైతులు



పీఎం కిసాన్ నిధులు విడుదల చేస్తున్న దృశ్యం

సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వాజ్, ఆర్డీఓ సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, మండల అధికారులు, రైతులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 3.0 నిధుల పంపిణీ.. యువనేత పరిటాల శ్రీరామ్..

**బత్తలపల్లి (తెలుగోడు), మార్చి 13 :**
రైతు సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. శుక్రవారం బత్తలపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ 3.0 మూడో విడత నిధుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల రైతు కుటుంబాల ఖాతాల్లోకి రూ.6,000 చొప్పున నిధులు జమ అవుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం తన వంతు సహాయాన్ని జతచేసి రైతులకు పెట్టుబడి సాయంగా అందిస్తున్నట్లు వివరించారు. రైతులు సాగులో ఎదుర్కొంటున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతిందని, ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి వ్యవసాయాన్ని మళ్లీ గాడిలో పెట్టే దిశగా పలు చర్యలు తీసుకుంటోందన్నారు. రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. పంటలకు అవసరమైన మద్దతు, పెట్టుబడి సాయం, సాగు సౌకర్యాల మెరుగుదల వంటి



రైతున్నలకు అన్నదాత సుఖీభవ నగదు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యువనేత పరిటాల శ్రీరామ్

అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీవో నరసింహా నాయుడు, తాహసిల్దార్ స్వర్ణలత, మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి, మండల టిడిపి కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, బిజెపి మాజీ కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, జనసేన పురంశెట్టి రవి, క్లస్టర్ నెట్టెం రమణ, యూనిట్ ఇంచార్జ్ బత్తల మనోజ్, కాకర్ల సురేంద్ర నాయుడు, మైనార్టీ నాయకులు సుభాన్, ఎర్రాయపల్లి చల్ల శీన, గుమ్మలకుంట కృష్ణారెడ్డి, నారాయణస్వామి, డీలర్ బొజ్జప్ప, రాఘవన్నపల్లి మండల శ్రీనివాసులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించండి

### ప్రదానోపాధ్యాయులు ప్రభురాజ్..

**అగళి (తెలుగోడు), మార్చి 13 :**
పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో కీలకమైన మలుపు అని, ఇక్కడ మీరు వేసే ప్రతి అడుగు భవిష్యత్తుకు పునాది అని మధూడి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ప్రభు రాజ్, ఇనగలూరు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పవన్ కుమార్, పి.బ్యాడిగెర జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఇరిగేపల్లి జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర పేర్కొన్నారు. ఇష్టపడి చదవి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు కొంత సమయం ఆధ్యాత్మిక వాతావరణంలో సరస్వతీ పూజలో కూర్చుని అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని అన్నారు. చదువును భారంలా భావించకుండా ఇష్టంతో చదివితే విజయం వరిస్తుందని అన్నారు.



పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న మండల విద్యాశాఖ అధికారులు

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం

**అగళి (తెలుగోడు), మార్చి 13 :**
మండలంలో ఈనెల 16 నుంచి 31 వరకు జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసారు. మండలంలో 2025 -26 విద్యా సంవత్సరంలో సంబంధించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశినట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. మండలంలో కేజీబీవీ, మధూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసారు. పరీక్ష కేంద్రాలకు చీఫ్ సూపర్డెంట్లు,డిపార్ట్మెంటల్ ఆఫీసర్ లను నియమిస్తారు. కేజీబీవీ అగళి సెంటర్కు 146 మంది విద్యార్థులు జెడ్ పి హెచ్ ఎస్ మధుడి సెంటర్‌కు 194 మంది విద్యార్థులు మొత్తం 340 నుండి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాస్తున్నారన్నారు.అదేవిధంగా విద్యార్థులు పరీక్షలు రాయడానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందుగానే మండల విద్యాశాఖ అధికారులు ఆయా పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి తగిన సౌకర్యాలని ఏర్పాటు చేయించారు.విద్యార్థులకు సరిపడా డెస్కును ఆయా సెంటర్లకు సరఫరా చేసి పరీక్ష హాలును సిద్ధం చేసారు. తగినంత వెలుతురు గాలి ఉండేటట్లు కిటికీలు ట్యూబ్లైట్లు ఫ్యాన్ లు ఏర్పాటు చేస్తారు.అలాగే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగడానికి మంచినీరు కూడా ఏర్పాటు చేస్తారు.పరీక్షలు జరుగుతున్న సమయంలో విద్యార్థులకు వైద్య పరమైన సహాయాన్ని అందించుటకు గాను వైద్యశాఖ వారికి తెలియజేస్తారు.పరీక్షలు నిర్వహించడంలో సహాయం కొరకు మండల విద్యాశాఖ అధికారిని సంప్రదించవచ్చు.



నేతన్న ఇంటికి వెళ్లి మగ్గం నేస్తున్న ఉషశ్రీ చరణ్

## సోమందేపల్లిలో కాఫీ విత్ క్యాడర్

### ప్రజలతో మమేకమైన ఉషశ్రీచరణ్..

**సోమందేపల్లి (తెలుగోడు) మార్చి 13:**
సోమందేపల్లిలోని సప్తగిరి కాలనీలో కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షురాలు కె.వి. ఉషశ్రీచరణ్ గ్రామ ప్రజలను పలకరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కాలనీలో ప్రతి గడపకు వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పులకరించారు. గతంలో జగనన్న ప్రభుత్వం ఉన్న సమయంలో పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ఆలోచించిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వివరించారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం అప్పట్లో చేపట్టిన పలు కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించారు. నేతన్నల కోసం ప్రతి ఏడాది రూ.24 వేల ఆర్థిక సహాయం అందించిన విషయాన్ని చెప్పారు. 50 సంవత్సరాలు దాటిన అర్హులైన చేనేత కార్మికులకు ప్రతి నెల నూతన పెన్షన్ అమలు చేసిన నాయకత్వం జగనన్నదేనని పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి పాలన ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేరలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండల ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు, సోమందేపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దాడి చేసారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**రొళ్ల (తెలుగోడు), మార్చి 13 :**
స్థానిక లక్ష్మి నరసింహస్వామి దేవాలయం లో శుక్రవారం పలువురు తనపై దాడి చేసారని బోయ గంగాధర్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. దేవాలయం లో 12 మంది కైవాడస్థులు పాల్గొనరాని ఈసందర్భంగా గ్రామస్థులకు దేవాలయానికి ఎలాంటి సంబంధం లేదని కేకలు వేశారని ఎందుకు లేదని ప్రశ్నించంగా వెనుక వైపు నుంచి ఒకే గుంపు కు చెందిన 7 మంది తనపై దాడి చేసారని వివరించారు. ఇదే సమయం లో తొడగొట్టి దౌర్జన్యం చేసారని తెలిపారు. 12 మంది కైవాడస్థులు సమక్షంలో నే జరిగింది వారిని పిలుపించి విచారించి తనకు న్యాయం చేయాలని పిర్యాదు

## గ్యాస్ కొరత లేకుండా చర్యలు తీసుకోండి

### బ్లాక్‌లో గ్యాస్ అమ్ముకుంటున్న గ్యాస్ ఏజెన్సీ ఏజెన్సీ యాజమాన్యంపై చర్యలు తీసుకోండి

**అగళి (తెలుగోడు), మార్చి 13 :**
ప్రజలకు గ్యాస్ కొరత లేకుండా రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఉదయం 11 గంటలైనా గ్యాస్ కార్యాలయానికి రాకపోవడంతో మండలం లోని ఇండియన్ గ్యాస్ వినియోగదారులు వందలాది మంది గ్యాస్ గోడౌన్ ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్ఫ్ కంట్రీలో జరుగుతున్న యుద్ధం మూలంగా గ్యాస్ కొరత ఏర్పడిందని గ్యాస్ ఏజెన్సీ వారు, అందులో పని చేసే యంత్రాంగం దందా నిర్వహిస్తున్నారని గ్యాస్ కొరత లేకుండా సిలిండర్లు బ్లాక్లో అమ్మకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సిలిండర్ 25 రోజులకు ఒకసారి బుక్ చేసుకోవడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు.గృహానికి వినియోగించే సిలిండర్ వెయ్యి రూపాయలు లోపు ఉండగా 1500 రూపాయలకు హోటళ్లకు ఉపయోగించే సిలిండర్ 2000 రూపాయలు ఉండగా 3000 రూపాయలు ఇలా బ్లాక్లో అమ్ముకుంటున్నారేమోననే అనుమానం వ్యక్తం చేస్తూ వినియోగదారులు ఆరోపిస్తున్నారు. వినియోగదారులకు సిలిండర్ అందక హోటల్ యాజమాన్యాలకు సిలిండర్ లు అందక నానా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి సిలిండర్లు కొరత లేకుండా చూడాలని తదితరులు పాల్గొన్నారు.



గ్యాస్ కార్యాలయం తలుపులు మూసి ఉండడంతో ఆందోళన చేపడుతున్న వినియోగదారులు



మండల విద్యాశాఖ అధికారి శోభారాణికి వినతిపత్రం అందిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

# పదవ తరగతి విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి

**పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలి.**
**గ్రామీణ విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి..**
**ఏఐఎస్ఎఫ్ నాయకులు..**

**కౌతాళం (తెలుగోడు), మార్చి 13 :**
కౌతాళం మండల కేంద్రంలో 16వ తేదీ నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలి.: ఏఐఎస్ఎఫ్ విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కౌతాళం మండల విద్యాశాఖ అధికారి శోభారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. ఈరేష్ మండల కార్యదర్శి సాయి వర్మ , మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన పదవ తరగతి పరీక్షల సమయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు ఎండలు పెరుగుతున్న దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద చల్లని త్రాగునీటి సౌకర్యం కల్పించాలి అలాగేపరీక్షాగదుల్లోవిద్యార్థులకు సరిపడా వెలుతురు ఉండాలని, ఫ్యాన్లు తిరిగేలా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కోరారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్ మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి. పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థుల కోసం పరీక్షా సమయాలకు అనుగుణంగా అదనపు బస్సు సర్వీసులు నడపాలి వారు విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యం కల్పించలేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు అనిమేష్ నాయకులు, రాము, తేజు, పాల్గొన్నారు. స్పందించిన మండల విద్యాశాఖ అధికారి కౌతాళం మండలంలో 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రతి పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా బెంచీలు కుర్చీలు ఏర్పాటు చేస్తున్నామని, పరీక్ష గదులలో ఫ్యాన్లు లైట్ల తో పాటు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు పరీక్ష కేంద్రాలలో ప్రథమ చికిత్సల కొరకు సదుపాయాలు కల్పిస్తామని వారన్నారు



దాట్ల కృష్ణంరాజు పరామర్శిస్తున్న కౌతాళం మండలం అధ్యక్షులు దేశాయ్ ప్రహల్లాద ఆచారి ఎమ్మెల్యే పీఏ వెంకటరామిరెడ్డి మాబుసాబ్, ఎంపీపీ బుజ్జి స్వామి , సర్పంచ్ పాల్ దినకర్

# వైసీపీ సీనియర్ నాయకుడు దాట్ల కృష్ణంరాజుకు పరామర్శ

**ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి..**

**కౌతాళం (తెలుగోడు), మార్చి 13 :**
కౌతాళానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు దాట్ల కృష్ణంరాజు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఆయనను పరామర్శించారు. విషయాన్ని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఫోన్‌లో దాట్ల కృష్ణంరాజుతో మాట్లాడారు. ఆయన ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. వైసిపి మండల అధ్యక్షుడు ప్రహ్లాద్ ఆచారి , ఎమ్మెల్యే పి.ఏ వెంకటరామిరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ మాబుసాబ్, కృష్ణంరాజు ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్, ఉపసర్పంచ్ సక్రి తిక్కయ్య, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, లింగారెడ్డి, వడ్డే రాముడు నర్సిరెడ్డి, ఉమాపతి వడ్డే చిన్న హుసేని, వార్డ్ మెంబర్ రామకృష్ణ, వడ్డే అంజి, ఉపేంద్ర, ఎంపీటీసీ ముకన్న, మౌలా, గణపతిరాజు, కుమార్ రాజు,వైసీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయపాల్, సోషల్ మీడియా ఖాదర్ లింగ తదితరులు పాల్గొన్నారు



దాట్ల కృష్ణంరాజు పరామర్శిస్తున్న నాయకులు

# లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

**ఎమ్మిగనూరు (తెలుగోడు), మార్చి 13 :**
గోనెగండ్ల మండలం బైలుప్పల గ్రామంలో వెలసిన శ్రీ ఉగ్ర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పరమ పూజ్య కమలానంద భారతి స్వామి ధార్మిక సదస్సు నిర్వహించారు. దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త , హిందూధర్మ పరిరక్షణ సంస్థ చైర్మన్ డా .శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి, నీలకంటేశ్వర దేవస్థానం ప్రెసిడెంట్ మాచాని శివశంకర్ , శివకేశవ , వీదీ మహేష్ ఎంవి రాజు, సభ్యులు వీరేష్ సల్వాజి ఈరన్న పాల్గొన్నారు.



పరమ పూజ్య కమలానంద భారతి స్వామి ఆశీస్సులు అందుకుంటన్న నేతలు





ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయల స్టాల్ పరిశీలిస్తున్న దృశ్యం.
స్వచ్ఛ రథంను ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు. రాఘవేంద్ర రెడ్డికి బొకే అందజేస్తున్న దృశ్యం

# రైతులకు అండగా పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ

## 41,992 మంది రైతుల ఖాతాలో రూ.23.85 కోట్లు జమ.. మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి ..

**పెద్దకడబూరు (తెలుగోడు), మార్చి 13 :**
రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అమలు చేస్తున్న పీఎం కిసాన్ -- అన్నదాత సుఖీభవ పథకం అన్నదాతలకు అండగా నిలుస్తోందని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు, ఏపీ కురువ కార్పోరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ, కోసిగి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నర్సిరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామంలోని చంద్రమ్మ ఫంక్షన్ హాల్‌లో మండల వ్యవసాయ అధికారిణి సుచరిత ఆధ్వర్యంలో పీఎం కిసాన్ -- అన్నదాత సుఖీభవ పథకం మూడవ విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. రైతులకు ప్రతి ఏడాది పెట్టుబడి సాయంగా పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి నెరవేర్చారని చెప్పారు. మూడు విడతలుగా రైతుల ఖాతాల్లో నేరుగా రూ.20 వేల చొప్పున జమ చేయడం జరుగుతోందన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మొత్తం 41,992 మంది రైతులకు రూ.23.85 కోట్లను ప్రభుత్వం జమ చేసిందని వివరించారు. పెద్దకడబూరు మండలంలో 9,662 మంది రైతులకు రూ.5.58 కోట్లు, కౌతాళం మండలంలో 14,451 మందికి రూ.8 కోట్లు, మంత్రాలయం మండలంలో 8,301 మందికి రూ.4.83 కోట్లు, కోసిగి మండలంలో 9,578 మందికి రూ.5.44 కోట్లు మూడవ విడతగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయినట్లు తెలిపారు. రాయలసీమ జిల్లాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కోట్లాది రూపాయలను కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశానికి వెన్నెముక అయిన రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.



పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ మెగా చెక్కు అందజేస్తున్న దృశ్యం

గత ప్రభుత్వ హయాంలో అనేక పథకాలలో అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రజలు 2024 ఎన్నికల్లో తగిన తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.
కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంత్రాలయం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కూటమి ప్రభుత్వం క్లీన్ స్వీప్ సాధించాలని, ఇందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు. అనంతరం పీఎం కిసాన్ -- అన్నదాత సుఖీభవ



సభలో మాట్లాడుతున్న మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి

పథకం కింద రైతులకు మెగా చెక్కును అందజేశారు. కార్యక్రమానికి ముందు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు, ఆకుకూరల స్టాల్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం మండల ప్రత్యేక అధికారి రాజు, ఏవోలు వరప్రసాద్, శేషాద్రి, గణేష్, తుంగభద్ర డ్యాం ఛైర్మన్ టిప్పు సుల్తాన్, ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు, సొసైటీ ఛైర్మన్లు అల్లూరు వెంకటపతి రాజు, తలారి ఆంజనేయులు, కందనాతి నరసప్ప, కోసిగి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు బొగ్గుల తిక్కన్న, డైరెక్టర్ కలుగొట్ల లక్ష్మన్న, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న, ఎన్. హనుమంతరెడ్డి, ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, ఆర్టీఎస్ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ మండల అధ్యక్షుడు గవిగట్టు మల్లికార్జున, మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గోనుమాను నరసన్న, జాలవాడి ముక్కన్న, కంబదహాల్ మునెప్ప, బూత్ యూనిట్ ఇన్‌చార్జ్ తలారి అంజీ, కౌతాళం టీడీపీ మండల అధ్యక్షుడు సురేష్ నాయుడు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ.
సమావేశానికి హాజరైన ఆయా గ్రామాల రైతులు

# సీఎం సహాయనిధి పేదలకు అండ

## 82 మంది లబ్దిదారులకు రూ.28.76 లక్షల చెక్కులు పంపిణీ.. మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి ..

**పెద్దకడబూరు (తెలుగోడు), మార్చి 13 :**
ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం మంత్రాలయం నియోజకవర్గంలో మరోసారి అనేక కుటుంబాలకు ఊరటనిచ్చింది. మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి శుక్రవారం మాధవరంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ ఇన్ చార్జ్



మాధవరంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న టీడీపీ ఇన్‌చార్జ్ రాఘవేంద్ర రెడ్డి

రాఘవేంద్ర రెడ్డి, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా మొత్తం 82 మంది లబ్ధిదారులకు రూ.28,76,658 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు అత్యవసర వైద్య చికిత్సల సమయంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అవసరమైన ప్రతి సందర్భంలో ఆర్థిక సహాయం అందిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమం రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. మంత్రాలయం నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, అవసరమైన సహాయం అందించేందుకు కట్టుబడి ఉన్నానని రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. ప్రజలు ఎదుర్కొనే కష్టకాలాల్లో ప్రభుత్వ పథకాలు వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని చెప్పారు.
సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కోసిగి మండలంలో 29 మందికి రూ.7,71,773, కౌతాళం మండలంలో 22 మందికి రూ.8,80,772, మంత్రాలయం మండలంలో 14 మందికి రూ.6,22,068, పెద్దకడబూరు మండలంలో 17 మందికి రూ.6,02,045 చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకడబూరుకు చెందిన టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ, మంత్రాలయం మండల అధ్యక్షుడు గోపాల్



పెద్దకడబూరులో సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన దృశ్యం

రెడ్డి, కోసిగి మండల నాయకులు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, కౌతాళం మండల అధ్యక్షుడు సురేష్ నాయుడు, పెద్దకడబూరు మండల మాజీ అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న, టీబీ ఎల్ఎల్‌సీ చైర్మన్ టిప్పు సుల్తాన్, కోసిగి మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సిరెడ్డి, టీడీపీ నాయకులు ఆర్. లక్ష్మయ్య, చావిడి వెంకటేష్, సొసైటీ చైర్మన్లు అయ్యన్న, కందనాతి నరసప్ప, తలారి మీ సేవ ఆంజనేయులు, వరదరాజులు, మాలపల్లి లక్ష్మన్న, తిప్పలదొడ్డి సర్పంచ్ మల్లయ్యతో పాటు నాలుగు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బుట్టా ఫౌండేషన్ గార్మెంట్స్ యూనిట్ ప్రారంభం

## మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక ..

**ఎమ్మిగనూరు (తెలుగోడు), మార్చి 13 :**
ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం రోడ్డులో బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గార్మెంట్స్ యూనిట్‌ను మాజీ పార్లమెంట్ సభ్యురాలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక ప్రారంభించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ, ఎమ్మిగనూరు పట్టణంలో గార్మెంట్స్ యూనిట్‌ను ఏర్పాటు చేయడం వెనుక ప్రధాన ఉద్దేశ్యం మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం అని తెలిపారు. గార్మెంట్స్ ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి లభించి వారి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని ఆమె అన్నారు. మొదటి అడుగే అని, భవిష్యత్తులో కూడా బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాలను చేపట్టేందుకు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక . గార్మెంట్స్‌లో శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడుతున్న రేణుక



గార్మెంట్స్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న మాజీ పార్లమెంట్ సభ్యురాలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక

సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్మెంట్స్ యూనిట్ మేనేజర్ ఉషా మేడంమహిళలు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

## హిరమండలం మార్కెట్ ఆశీలు వేలం పాట వాయిదా

**హిరమండలం (తెలుగోడు), మార్చి 13 :**
హిరమండలం మేజర్ గ్రామ పంచాయతీ మార్కెట్ ఆశీలు వేలం పాట వాయిదా పడింది.శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం యందు 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రోజు వారీ మార్కెట్ ఆశీలు,బస్సు, కార్ట్ స్టాండ్ వేలం పాట నిర్వహించారు.ఇందుకోసం ప్రభుత్వ పాట గా 6,98,250 రూపాయలు గా ఖరారు చేశారు.వేలం పాట లో పాల్గొన్న 9 మంది పాట దారుల్లో హెచ్చు పాటదార్లు లేక పోవడం ప్రభుత్వ నిబంధనల మేరకు వాయిదా వేయవలిసి వచ్చిందని గ్రామ పంచాయతీ ఈ.ఓ సాయిప్రసాద్ తెలిపారు. మరల నిర్వహించనున్న వేలం పాట ఖరారు తేదీ త్వరలో ప్రకటించనున్నట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమం లో డెప్యూటీ ఎంపీడీవో బి.గోవిందరావు, జూనియర్ అసిస్టెంట్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

**నెల్లూరు (తెలుగోడు), మార్చి 13 :**
నెల్లూరుల కలెక్టర్ ఆఫీస్‌లో తొలి కవయిత్రి మొల్లమాంబ 586వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చెంచల బాబు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆతుకూరి మొల్లమాశీబ 16వ శతాబ్దం తెలుగు కవయిత్రి తెలుగులో రామాయణశీగా ప్రసిద్ధి చెందిన రామాయణం ను రచించిన మహిళా అని కొనియాడారు అలాగే కూటమి ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు మొల్లమాంబ జయంతి ని ప్రభుత్వం ద్వారా చేయించడం చాలా శుభసూచికమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం బీసీలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటలక్ష్మి బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో మొల్ల జయంతి వేడుకలు నిర్వహిస్తున్న మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చెంచల బాబు యాదవ్

## పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ నిధులు మంజూరు

**వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి ..**

**ముద్దనూరు (తెలుగోడు), మార్చి 13 :**
పీఎం కిసాన్ పథకం ద్వారా మండలంలో 5748 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం పియం కిసాన్ పథకం క్రింద 3.42 కోట్లు నిధులు మంజూర అవుతున్నట్లు, నిధులు నేరుగా రైతుల ఖాతాలో జమ అవుతున్నట్లు ఏవో కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం 3 వ విడత క్రింద 2.30 కోట్ల, పి.యం. కిసాన్ పథకం 22 వ విడత క్రింద 1.12 కోట్లు నిధుల ద్వారా రైతులు లబ్ధి పొందుతారని అన్నారు. మండలంలో 5748 మంది రైతులుఉన్నారన్నారు. అలాగే వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ఆశయం అన్నారు.

## 16 నుంచి ఒంటిపూట బడులు

**ఎం ఇ ఓ శ్రీధర్..**

**రోళ్ల (తెలుగోడు), మార్చి 13 :**
ఈనెల 16 నుండి ఏప్రిల్ 23 వరకు 1 నుండి 9 తరగతుల వరకు ఉదయం 7:45 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నట్లు ఎం ఇ ఓ శ్రీధర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో తరగతులు మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 5 వరకు జరుగుతాయని ఎం ఇ ఓ శ్రీధర్ తెలిపారు. పరీక్షలు లేని రోజుల్లో సాధారణ పాఠశాల సమయాల ప్రకారం ఉదయం 7:45 నుండి మధ్యాహ్నం 12:30 వరకు తరగతులు



కొనసాగుతాయన్నారు.ఉదయం 7:45 లోపల "ఇన్-టైమ్" నమోదు చేయాలని మధ్యాహ్నం 12:30 తరువాత "అవుట్-టైమ్" నమోదు చేయాలన్నారు. ఒంటిపూట బడులు అమలులో ఉన్న కాలంలో 1/2 డే క్యాజువల్ లీవ్ (1/2 సీఎల్ ) పెట్టరాదన్నారు. అప్రూవ్ కూడా చేయరాదన్నారు. ఎస్ఎస్సి పరీక్షల డ్యూటీకి వెళ్లే ఉపాధ్యాయులు, అటెండెన్స్ యాప్‌లో "ఎస్ఎస్సి డ్యూటీ" నమోదు చేయాలన్నారు. ఫేషియల్ అటెండెన్స్ తప్పనిసరిగా నమోదు చేయాలి.పరీక్షలు లేని రోజుల్లో పాఠశాలకు

# రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**మూడో విడతగా రూ.2,675.97 కోట్లు విడుదల శాసనసభ్యులు కాకర్ల సురేష్ ..**

**ఉదయగిరి (తెలుగోడు), మార్చి 13 :**
రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్నారు. శుక్రవారం నాడు పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ మూడవ విడత నిధుల విడుదల సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ రైతుల తరఫున ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓ ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో రైతులకు లబ్ధి చేకూరుతోందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు 20 వేలు ఆర్థిక సహాయం చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యం అన్నారు. రాష్ట్రంలోని 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో 2675 కోట్లు జమ చేసి రైతు పక్షపాత ప్రభుత్వమని తెలియజేశారున్నారు. ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో 45 వేల మందికి 25 కోట్లును వారు బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా జమ కావడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలకు అవసరమైన పెట్టుబడులను సమకూర్చుకునే అవకాశం కలిగిందని ఎమ్మెల్యే కాకర్ల పేర్కొన్నారు. రైతుల జీవితాల్లో సంతోషం, స్థిరత్వం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మూడవ విడత నిధుల విడుదలతో రైతులకు మరింత ఆర్థిక భరోసా లభిస్తుందని, రైతాంగం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్, మండల కన్వీనర్ బయన్న, మైనారిటీ నాయకులు రియాజ్, యువ నాయకులు శివ, జల్సా యాదవ్, తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ మూడవ విడత చెక్కు అందిస్తున్న ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్





పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ మూడవ విడత చెక్కు విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్

# వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థినికి స్వర్ణ పతకం

**గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా స్వప్నకు పురస్కారం ..**

**ముద్దనూరు (తెలుగోడు), మార్చి 13 :**
స్థానిక వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థిని స్వప్న శుక్రవారం యోగి వేమన యూనివర్సిటీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా స్వర్ణ పతకం అందుకున్నారు. శుక్రవారం యోగి వేమన యూనివర్సిటీలో జరిగిన 11,12,13,14వ స్నానికోత్సవ వేడుకల్లో శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల ముద్దనూరు విద్యార్థిని ఆర్ స్వప్న కుమారి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ (స్వర్ణ పతకం) సాధించారు. గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ఆమె ఈ ప్రతిష్టాత్మక పతకాన్ని అందుకున్నారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ విద్యార్థినిని అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థిని స్వప్న మాట్లాడుతూ, తన తల్లిదండ్రుల దీవెనలు, అత్తమామల ఆశీస్సులతో పాటు అన్న అమర్, వదిన అశ్విని అందించిన ప్రోత్సాహం, తన భర్త బాలు అందించిన నిరంతర సహకారం వల్లనే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. కళాశాల చైర్మన్ శ్రీను మాట్లాడుతూ కళాశాల విద్యార్థిని స్వప్న యూనివర్సిటీ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి, గవర్నర్ నుంచి అందుకోవడం అందరికీ గర్వకారణం అన్నారు. శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల కీర్తిని ఆమె శిఖరాగ్రాన నిలిపిందన్నారు. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఎలాంటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని స్వప్న నిరూపించింది. ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అని తన అభినందనలు తెలియజేశారు. కళాశాల అధ్యాపక బృందం, కుటుంబ సభ్యులు స్వప్నను ఘనంగా అభినందించారు.




గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న స్వప్న



పురస్కారం అందుకుంటున్న స్వప్న







లబ్ధిదారులకు సీఎం నిధి చెక్కులు పంపిణీ చేస్తున్న టిడిపి ఇంచార్జి ఎన్ రాఘవేందర్ రెడ్డి, నాయకులు టిప్పు సుల్తాన్, సురేష్ నాయుడు

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

**చెక్కుల పంపిణీ.. ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి..**

**కౌతాళం (తెలుగోడు), మార్చి 13 :**
పేదలకు సీఎం సహాయ నిధి వరం అని టిడిపి ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు. మాధవరం గ్రామంలోని రాఘవేందర్ రెడ్డి నివాసంలో నాలుగు మండలాలకు సంబంధించి లబ్ధిదారులకు రూ. 28,76,658 చెక్కులు అందచేశారు. (మంత్రాలయం మండలంలో 14 మందికి రూ. 6,22,068, కోసిగి మండలంలో 29 మందికి రూ. 7,71,773, పెద్దకడుబురు మండలంలో 17 మందికి రూ. 6,02,045, కౌతాళం మండలంలో 22 మందికి రూ. 8,80,772 అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్న పేదల సంక్షేమం ధ్యేయంగా రాజీలేకుండా పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.

పేదలు అనారోగ్యం పాలైనప్పుడు ఆస్తులు అమ్ముకోకుండా వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి పేదలకు వరంలా సీఎం సహాయ నిధి అందిస్తున్నారన్నారు. మీకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆదరించారించాలని కోరారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు ముత్తురెడ్డి మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి సురేష్ నాయుడు. టిబిపి చైర్మన్ టిప్పుసుల్తాన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సారెడ్డి, మాలపల్లి లక్ష్మయ్య, వెంకటేష్, సొట్టయ్య , బసప్ప నాయుడు, వీరేష్, సురేష్, పూజారి, గొట్టయ్య మొదలగు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






లబ్ధిదారులకు సీఎం నిధి చెక్కులు పంపిణీ చేస్తున్న టిడిపి ఇంచార్జి ఎన్ రాఘవేందర్ రెడ్డి, నాయకులు టిప్పు సుల్తాన్, సురేష్ నాయుడు



విద్యార్థినికి పరీక్ష ప్యాడ్ అందిస్తున్న మాజీ జడ్పిటిసి సభ్యులు దామామహేశ్వరరావు

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

**మాజీ జడ్పిటిసి సభ్యులు దామామహేశ్వరరావు..**

**ఉదయగిరి/ కొండాపురం (తెలుగోడు), మార్చి 13 :**
కొండాపురం మండలం కొమ్మి పంచాయతీలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి సురేంద్ర ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనలతో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు సుమారు 40 మందికి పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వర రావు, అంబటి సురేంద్ర మాట్లాడుతూ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గంలో ట్రస్ట్ ఆవిర్భావం నుండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను గుర్తించి ఆర్థికంగా సామాజికంగా వృత్తిపరంగా సేవలందిస్తున్నటువంటి ఏకైక చారిటబుల్ ట్రస్ట్ ఉంది అని అంటే అది కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అని కొనియాడారు. ఆపదలో ఉన్న అభాగ్యులకు వివిధ అనారోగ్య బాధితులకు యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ తరగతులు అందిస్తూ నియోజకవర్గంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కు ప్రత్యేక స్థానం సంపాదించినటువంటి ఘనత మన శాసనసభ్యులు కాకర్ల సురేష్ దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం మాల్యాద్రి, ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందించిన మాజీ జడ్పిటిసి సభ్యులు దామామహేశ్వరరావు

## కేజీబీవీ గురుకుల పాఠశాల తనిఖీ

**తహసిల్దార్ చంద్రశేఖర్ ..**

**రోళ్ల (తెలుగోడు), మార్చి 13 :**
మండల పరిధిలోని ఆవినకుంట గ్రామం లోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, దొమ్మరాహట్టి దగ్గర ఉన్నా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను తహసిల్దార్ చంద్రశేఖర్ రెవెన్యూ సిబ్బందితో కలిసి శుక్రవారం తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్ యొక్క నిల్వ,అవసరాలు వంటగది పరిశుభ్రతను పరిశీలించారు అనంతరం మౌలిక వసతులు అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు నాణ్యమైన విద్య,హాస్టల్ మెనూ ప్రకారం భోజన సదుపాయం కల్పించాలని ప్రిన్సిపాల్ లను సూచించారు.పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ మున్వర్ జాన్ ప్రిన్సిపల్ మైలారప్ప విఆర్ఓ ధనలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.



ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్



గురుకుల పాఠశాలలోని వంట కార్మికులతో మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్.

## మద్దెలచెరువులో అరటి తోట దగ్ధం

**రూ.10 లక్షల నష్టం**

**తాడిమర్రి (తెలుగోడు), మార్చి 13 :**
పొలం మీద చెమట చిందిస్తూ ఏడాది పాటు కష్టపడి పెంచిన పంట ఒక్క రాత్రిలోనే బూడిద కావడంతో ఓ రైతు కన్నీరు మున్నీరవుతున్న ఘటన తాడిమర్రి మండలం మద్దెలచెరువు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మద్దెల చెరువు గ్రామానికి చెందిన రైతు నాగార్జున రెడ్డి రెండు ఎకరాల్లో అరటి పంట సాగు చేశారు. పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఏడాది కాలంగా ఎంతో శ్రమించారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంట కోతకు సిద్ధమవుతున్న సమయంలో దుండగుల దుశ్చర్య రైతు ఆశలను మట్టుబెట్టింది.గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అరటి తోటకు నిప్పంటించినట్లు గ్రామస్థులు తెలిపారు. దీంతో తోట మొత్తం అగ్నికి ఆహుతైపోయింది. ఈ ఘటనలో రైతుకు సుమారు రూ.10 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా. ఏడాది పాటు కష్టపడి పెంచిన పంట ఇలా బూడిద కావడంతో నాగార్జున రెడ్డి తీవ్ర మనోవేదనకు గురయ్యారు. అప్పులు చేసి సాగు చేశాను... ఇప్పుడు నా పరిస్థితి ఏమిటి అంటూ ఆయన రోదించిన తీరు అక్కడి వారిని కదిలించింది. సంఘటనా స్థలానికి చేరుకున్న గ్రామస్థులు పరిస్థితిని పరిశీలించి బాధిత రైతుకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం అందించి రైతును ఆదుకోవాలని వారు కోరుతున్నారు.



కాలిపోయిన అరటి పంటను చూపుతున్న రైతన్న నాగార్జున రెడ్డి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న మండల రైతు సంఘం అధ్యక్షుడు జయచంద్ర రెడ్డి నాయకులు రైతులు

# గ్యాస్ కొరత లేకుండా చర్యలు తీసుకోండి

**బ్లాక్‌లో గ్యాస్ అమ్ముకుంటున్న గ్యాస్ ఏజెన్సీ..**
**ఏజెన్సీ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోండి..**

**కనేకల్ (తెలుగోడు), మార్చి 13 :**
ప్రజలకు గ్యాస్ కొరత లేకుండా రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు మండల రైతు సంఘం అధ్యక్షుడు జై చంద్రారెడ్డి శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల్ఫ్ కంట్రీలో జరుగుతున్న యుద్ధం మూలంగా గ్యాస్ కొరతా ఏర్పడిందని గ్యాస్ ఏజెన్సీ వారు, అందులో పని చేసే యంత్రాంగం ఇష్టారాజ్యంగా ధరలు రెట్టింపుగా తీసుకుంటూ దందా నిర్వహిస్తున్నారని గ్యాస్ కొరత లేకుండా సిలిండర్లు బ్లాక్లో అమ్మకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిలిండర్ 25 రోజులకు ఒకసారి బుక్ చేసుకోవడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. గృహానికి వినియోగించే సిలిండర్ వెయ్యి రూపాయలు లోపు ఉండగా 2000 రూపాయలకు హోటళ్లకు ఉపయోగించే సిలిండర్ 2000 రూపాయలు ఉండగా 4000 రూపాయలకు కొంతమంది సిలిండర్లు అందించే సిబ్బంది అడ్డదిడ్డమైన రేట్లతో వినియోగదారులను దోచుకుంటున్నారన్నారు. ఇలా బ్లాక్లో అమ్మడం వల్ల వినియోగదారులకు సిలిండర్ అందక హోటల్ యాజమాన్యాలకు సిలిండర్ లు అందుక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి సిలిండర్లు కొరత లేకుండా చూడాలని రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి హరినాథ్ రెడ్డి, ఏపీ రైతు సంఘం ఎర్రగుంట అధ్యక్షుడు గంగిరెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కుంటలో తనిఖీలు చేస్తున్న సీఐ శ్రీనివాసులు ,పోలీస్ బృందం .

# యాడికిలో పోలీసుల విస్తృత తనిఖీలు

**సీఐ శ్రీనివాసులు..**

**యాడికి (తెలుగోడు), మార్చి 13 :**
యాడికి మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం కాట్నాసర్చ్ వజ్ర పదాహార్‌లో భాగంగా శ్రీనివాసులు తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు శుక్రవారం కుంట సీఐ శ్రీనివాసులు పోలీస్ బృందంతో తలిఖీలు చేయగా అందులో బెల్ట్ షాపు వద్ద పట్టుకొని 10 మద్యం బాటిల్ సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు అలాగే కుంటలో మద్యం తాగుతున్న ఆరు మంది నీ పట్టుకొని కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు. వీటితోపాటు కుంటలో దుకాణాలన్ని తనిఖీలు చేశారు అలాగే అక్రమంగా అక్రమ ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని తహసిల్దార్ కు అప్పగించినట్లు సిఐ శ్రీనివాసులు తెలిపారు.





ప్రజలకు అవగాహన కలిగిస్తున్న సీఐ శ్రీనివాసులు..

# అమరావతికి వచ్చేది ప్రపంచ దేశాల వరద కాదు కృష్ణ, తుంగభద్ర వరద!

అమరావతికి ప్రపంచ దేశాలు వస్తాయో లేదో కానీ రాయలసీమ గుండా వచ్చే కృష్ణ,తుంగభద్ర వరద మాత్రం ముంచేది ఖాయం. ప్రపంచం అమరావతి వైపు చూస్తోందని చెబుతున్న కుహనా మేధావులు ప్రపంచం చూస్తుందో లేదో కానీ,కృష్ణా తుంగభద్ర నదులపై ప్రాజెక్టులు నిర్మించని కారణంగా,వాటి గుండా వచ్చే వరద జలాలు మాత్రం అమరావతి రాజధాని ముంచేస్తాయి అన్నది అక్షర సత్యం.



ఈ వాస్తవ పరిస్థితులు తెలిసి శివరామకృష్ణన్ కమిటీ ఇక్కడ రాజధాని నిర్మాణం సహేతుకం కాదని చెప్పిన విషయం గుర్తుపెట్టుకోవాలి. ఇది తెలియని శివాజీ లాంటి సినిమా యాక్టర్లు,మరి కొంతమంది అభివృద్ధి కేంద్రీకరణ కోరుకునే కుహనా మేధావులు ఏవేవో మాట్లాడుతున్నారు.

రాయలసీమ ప్రాంతంలో ప్రవహిస్తున్న కృష్ణా,తుంగభద్ర నదులపై ట్రిబుల్ ఇంజన్ సర్కార్ ఎన్నికలలో చెప్పినట్టుగా ప్రాజెక్టులు నిర్మించకపోవడం వల్ల ఒకవైపు తుంగభద్ర,శ్రీశైలం డ్యాం లలో 135 టీఎంసీలు పూడిక ద్వారా నష్టపోతున్న నీరు,మరోవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోరిన విధంగా చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపేసిన ఫలితంగా బాగా వర్షాలు పడే సంవత్సరంలో కర్ణాటక రాష్ట్రం నుండి వచ్చే భారీ వరద, మరియు రాయలసీమ ప్రాంతంలో అడపా దడపా పడే వర్షపు నీరు తోడై మధ్య కోస్తా, తెలంగాణ ప్రాంతాలలో ఉప్పొంగి వచ్చే కొండవీడు వాగు లాంటి వాటి దాటికి అమరావతి రాజధానికి వరదలు తప్ప ఏమీ రావనే నిజాలు,వీకెండ్ రాజకీయాల కోసం ప్యాకేజీ తీసుకొని హైదరాబాదు నుండి తరచూ వచ్చే శివాజీ లాంటి కుహనా రాజకీయ బ్రోకర్లు తెలుసుకుంటే మంచిది, లేకుంటే హైదరాబాదు మాదిరిగా మరోసారి నిర్బంధ అభివృద్ధి కేంద్రీకరణ పేరుతో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక విధ్వంసం జరగకుండా, మరోసారి విడిపోకుండా శివాజీ లాంటి వారు ఈ ట్రిబుల్ ఇంజన్ సర్కార్ ను మేలుకొలిపితే మంచిది లేకుంటే ఇప్పటికే అభివృద్ధి అంతా అమరావతిలో కేంద్రీకరించారన్న ఆగ్రహా వేషాలతో ఉన్న రాయలసీమ ప్రజలు కుహనా మేధావులను తరిమి తరిమి కొట్టే కాలం ఎంతో దూరం ఉండదు.

**- కెవి రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు,**
**వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక, అనంతపురం.**

## ఉరవకొండ, రాయదుర్గం నియోజకవర్గం ప్రజల

# దశాబ్దాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**ప్రతి ఊరుకి తాగునీరు...**
**ప్రతి ఇంటికి కుళాయి..**
**ఉరవకొండ, రాయదుర్గంలో జల్ జీవన్ పనులు చేపట్టేందుకు కెబినెట్ గ్రీన్ సిగ్నల్..**
**ఉరవకొండకు 480 కోట్లు,**
**రాయదుర్గంకు 380 కోట్లు కేటాయింపు..**
**సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు ..**
**ఎన్నికల హామీ నెరవెరినందుకు సంతోషంగా ఉంది..**
**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్..**

**బెళగుప్ప (తెలుగోడు), మార్చి 13 :**
ఉరవకొండ, రాయదుర్గం నియోజకవర్గాలకు సాగునీటిని అందించి భూముల దాహం తీర్చి.. భూములను బంగారం చేసిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు ప్రజల దాహార్తి తీర్చేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఉరవకొండ, రాయదుర్గం నియోజకవర్గాలను జల్ జీవన్ మిషన్ పరిధిలోకి తీసుకోవాలన్న మంత్రి పయ్యావుల కేశవ్ ప్రతిపాదనను ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రి వర్గం ఆమోదించింది. దీంట్లో భాగంగా తాగునీటి ప్రాజెక్టు.. ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఇచ్చేలా ఉరవకొండ నియోజకవర్గానికి రూ. 480 కోట్లు, రాయదుర్గం నియోజకవర్గానికి రూ. 380 కోట్లు కేటాయించారు. దీంతో ఉరవకొండ, రాయదుర్గం నియోజకవర్గాల ప్రజల దశాబ్దాలుగా ఉన్న తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి



ప్రభుత్వం ఉరవకొండ, రాయదుర్గం నియోజకవర్గాలను జల్ జీవన్ మిషన్ పరిధిలోకి తెచ్చి తన నిబద్ధతను చాటుకుంది. "ప్రతి ఊరుకు నీరు.. ప్రతి ఇంటికి కుళాయి" అన్న సంకల్పంతో ఎన్నికల సమయంలో మంత్రి పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు. ఈ హామీని సాకారం చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టారు. శుక్రవారం జరిగిన కెబినెట్లో మంత్రి పయ్యావుల ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. సీమకు గతంలోనే సాగునీటి రంగానికి ప్రాధాన్యతనిచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు తాగునీటి సమస్యను కూడా రూపుమాపేందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు దశాబ్దాలుగా తాగు నీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్న ఈ ప్రాంత ప్రజల మొర ఆలకించి, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులో ఈ రెండు నియోజకవర్గాలను చేర్చినందుకు మంత్రి పయ్యావుల కేశవ్ కెబినెట్లోనే కృతజ్ఞతలు తెలిపారు. తమ దాహార్తి తీర్చిన సీఎం చంద్రబాబును ఉరవకొండ, రాయదుర్గం ప్రజలు ఎన్నటికీ మరిచిపోలేరని... ఆ నియోజకవర్గాల ప్రజల తరపున కూడా మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టుతో ఉరవకొండ, రాయదుర్గంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని, ఇది ఈ ప్రాంత అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పయ్యావుల కేశవ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు వల్ల రాబోయే రోజుల్లో మహిళలకు నీటి కష్టాలు తప్పడంతో పాటు, స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందుతుందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

# పట్టణంలో అభివృద్ధిని చూసి ఓటేయమని కోరండి

**మునిసిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి..**

**తాడిపత్రి (తెలుగోడు), మార్చి 13 :**
పట్టణంలో అభివృద్ధిని చూసి ఓటేయమని కోరాలని మునిసిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి కౌన్సిలర్లకు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీతో ప్రస్తుత మున్సిపల్ కౌన్సిల్ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో కౌన్సిలర్లను ఉద్దేశించి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం గతంలో అందరూ కలిసి పనిచేశామని తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం చేపట్టిన పలు కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా అమలు చేసినట్లు పేర్కొన్నారు. మున్సిపల్ పాలనలో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పని చేయడం ముఖ్యమని అన్నారు.త్వరలో రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి అంశాన్ని ప్రధానంగా తీసుకుని ప్రజలను ఆకర్షించాలని సూచించారు. ఎన్నికల్లో ఎవరు పోటీ చేసినా సరే, ప్రజలను మీరైనా మేమైనా అభివృద్ధిని చూసి ఓటేయండని కోరాలని కౌన్సిలర్లకు సూచించారు. పట్టణ అభివృద్ధి కోసం పనిచేసే వారికి ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ పరిధిలో ఇంకా అభివృద్ధి



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి

చెందాల్సిన అనేక అంశాలు ఉన్నాయని, వాటి కోసం వచ్చే రోజుల్లో కూడా అందరూ కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణం మరింత అభివృద్ధి చెందేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొని పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

# తాడిపత్రిలో గ్యాస్ ఏజెన్సీల తనిఖీ

**గ్యాస్ సిలిండర్ల కొరత లేదు..**

**తాడిపత్రి (తెలుగోడు), మార్చి 13 :**
తాడిపత్రి లోని ప్రధాన గ్యాస్ ఏజెన్సీలలో శుక్రవారం సివిల్ సప్లైస్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా సి.ఎస్.డి.టి మల్లేష్ మాట్లాడుతూ అనంతపురము జిల్లా సంయుక్త కలెక్టర్, జిల్లా పౌర సరఫరాల అధికారి వారి ఆదేశాల మేరకు గ్యాస్ సరఫరాపై వస్తున్న వదంతులు, తప్పుడు సమాచారాన్ని అరికట్టేందుకు తాడిపత్రి పట్టణంలో ఉన్న శ్రీకాంత్ ఎంటర్ప్రైజెస్, వేద్ ఎంటర్ప్రైజెస్, భాస్కర్ ఇండేన్ ఏజెన్సీలలో నిల్వలను సంభందిత గొడోన్,



గ్యాస్ గౌడన్ తనిఖీ చేస్తున్న దృశ్యం



గ్యాస్ ఏజన్సీలో రికార్డులు తనిఖీ చేస్తున్న దృశ్యం

కార్యాలయాలలో తనిఖీ చేశామన్నారు. ప్రస్తుతానికి తాడిపత్రిలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, వినియోగదారులు ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి బుకింగ్ ల మధ్య పట్టణ ప్రాంతంలో 30 రోజులు, గ్రామీణ ప్రాంతంలో 45 రోజుల గ్యాప్‌ను ఖచ్చితంగా అమలు చేయాలని ఆయిల్ కంపెనీలు ఏజెన్సీలను ఆదేశించారని తెలిపారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ బుకింగ్ చేసేటప్పుడు కొంత సమ్యవనం పాటించాలని, సర్వర్ సాంకేతిక కారణాలు ఉండటం వలన ఆయిల్ కంపెనీలు బుకింగ్ స్వీకరించడం లేదని ఓటిపి ద్వారానే తప్పక డెలివరీ చేస్తారని తెలిపారు. ముఖ్యంగా ఈకెవైసి చేపించుకోకపోతే బుకింగ్ కాదని ఆయిల్ కంపెనీలు తెలిపాయన్నారు.



చెక్కు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

# అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ చెక్కు ఆవిష్కరణ

**శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి ..**

**తాడిపత్రి (తెలుగోడు), మార్చి 13 :**
అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ 18,16 కోట్ల చెక్కును శుక్రవారం శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి ఆవిష్కరించారు. పెద్ద వడుగూరు మండల కేంద్రంలో అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మూడో విడత నిధుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మన రైతన్నలకు ప్రభుత్వ సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ రైతు బలంగా ఉంటేనే దేశం బలంగా ఉంటుందనే ఆలోచనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయన్నారు.అ న్నదాత సుఖీభవ –పీఎం కిసాన్ రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రైతన్నలకు ఆర్థికంగా మరింత బలం చేకూరాలని ఆకాంక్షిస్తూ ఇక్కడికి విచ్చేసిన ప్రతి రైతు సోదరులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అన్నదాత సుఖీభవ' పథకం ఒక్కో రైతు ఖాతాకు కేంద్ర ప్రభుత్వం రూ. 2,000, రాష్ట్ర ప్రభుత్వం 4,000, మొత్తంగా రూ.6,000లు జమ చేస్తున్నాయని తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయని తెలిపారు.



అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రర్‌గా బాధ్యతలు చేపట్టిన కె.వి కవిరాజు

# అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రర్‌గా కవిరాజు

**గ్రూప్ -2లో సబ్ రిజిస్ట్రర్‌గా ఉద్యోగం..**
**ఐఏఎస్ సాధించాలన్నదే లక్ష్యం..**

**బెళగుప్ప (తెలుగోడు), మార్చి 13 :**
బెళుగుప్పకు చెందిన కురుబ కె.వి కవిరాజు అనంతపురం అర్బన్ సబ్ రిజిస్టరర్ గా శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. కనేకల్ మండలంలోని హనకనహాల్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కవిరాజు గతంలో గ్రూప్ 1 కు సన్నద్ధమై అందులో ఎంపీడీవో గా ఉద్యోగం సంపాదించారు. అయితే కొన్ని అనివార్య కారణాల వలన ఎంపీడీవో ఉద్యోగాన్ని వదిలి మరలా ఉపాధ్యాయ వృత్తికి తిరిగి వచ్చి విధులు నిర్వర్తిస్తున్నారు. మరల గ్రూప్ 2 కు ప్రయత్నించి మొన్న వచ్చిన గ్రూప్ 2 ఫలితాలలో సబ్ రిజిస్టర్ గా ఉద్యోగం సంపాదించాడు. తల్లిదండ్రులు శ్రీనివాసులు,సుధ ఎంతో కష్టపడి కవిరాజు కు వెన్నెముకగా నిలిచి ఉద్యోగ కల్పనకు సహకరించారు. తల్లిదండ్రుల యొక్క రుణం ఎలా తీర్చుకుంటానోనని కవిరాజు తెలిపాడు. ముఖ్యంగా ఆర్డిటీ సంస్థ తన ఆరోగ్య సమస్యకు సహకరించి, ఉన్నత చదువులకు సహకారం అందించిన ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ కు, ప్రాథమిక విద్యా దశ నుంచి ఉన్నత స్థాయి వరకు విద్య నేర్పిన గురువులకు పాదాభివందనం తెలిపారు. ఇంతటితో తమ లక్ష్యం ఆగదని సబ్ రిజిస్టర్‌గా విధి నిర్వహణ చేస్తూ తమ లక్ష్యమైన ఐఏఎస్ ను సాధించడమే ధ్యేయమన్నారు.


# అభివృద్ధి దిశగా వజ్రగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం

**తాడిపత్రి (తెలుగోడు), మార్చి 13 :**
తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోనున్న జూటూరు గ్రామానికి సమీపంలో వెలసిన పవిత్రక్షేత్రం శ్రీ వజ్రగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం అభివృద్ధి దిశగా మరో కీలక ముందడుగు పడింది. ఈ అభివృద్ధి కార్యక్రమం తాడిపత్రిని ఆలయాల నగరంగా (టెంపుల్ సిటీగా) తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిల నాయకత్వంలో భాగంగా ముందుకు సాగుతుంది. తాడిపత్రి అభివృద్ధికి ఎప్పటికప్పుడు కృషి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి తాడిపత్రి ప్రాంతంలోని పలు ప్రాచీన దేవాలయాలను అభివృద్ధి చేసి, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మార్చాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారు.



నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి

భక్తుల రాకపోకలకు సౌకర్యార్థం జూటూరు గ్రామం నుండి శ్రీ వజ్రగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం వరకు సుమారు 2.50 కోట్ల రూపాయల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం పనులు చివరి దశకు చేరుకోగా త్వరలోనే ఈ రహదారి భక్తులకు అందుబాటులోకి రానుంది. ఆ లక్ష్యాన్ని కార్యరూపం దాల్చించడంలో భాగంగా తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని జూటూరు -- వజ్రగిరి ఆలయ రహదారి పనులను వేగవంతం చేయించారు. గతంలో ఈ దేవాలయానికి వెళ్లే మార్గం సరిగా లేకపోవడం వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్డు మట్టి మార్గంగా మారి ప్రయాణం చాలా కష్టంగా ఉండేది. ఇప్పుడు జరుగుతున్న తార్ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారనుంది. భక్తులు సులభంగా వాహనాలతోనే ఆలయానికి చేరుకునే అవకాశం కలగనుంది. దాంతో వజ్రగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దర్శనం కోసం వచ్చే భక్తుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు.
ప్రాచీన చరిత్ర కలిగిన ఈ దేవాలయం స్థానికులకు మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాల భక్తులకు కూడా విశేషమైన భక్తి కేంద్రంగా నిలిచింది. ప్రతి సంవత్సరం ఉత్సవాలు, ప్రత్యేక పూజలు జరిగే సమయంలో వేలాది మంది భక్తులు స్వామి దర్శనం కోసం ఇక్కడికి తరలి వస్తుంటారు. రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల



తారు రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్న దృశ్యం

ఇంతకాలం వారు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
ఇప్పుడు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల చొరవతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికిందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులు పూర్తయ్యాక ఈ ప్రాంతానికి మరింత అభివృద్ధి అవకాశాలు కూడా వస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ రహదారి నిర్మాణం పూర్తయిన వెంటనే జూటూరు నుండి వజ్రగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి ప్రయాణం సులభతరం కావడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం పొందే అవకాశం కలుగనుంది. ఈ అభివృద్ధి కార్యక్రమం తాడిపత్రిని నిజమైన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మార్చే దిశలో మరో కీలక అడుగుగా స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.



## అల్లు అర్జున్, అట్లీల ప్రాజెక్ట్‌పై కథనాలు


ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిని రేకెత్తిస్తున్న ప్రాజెక్టులలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ దర్శకుడు అట్లీ కలయికలో రూపొందుతున్న సినిమా ఒకటి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్‌ను కేవలం పాన్ ఇండియా స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని రూపొందిస్తున్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే జవాన్ చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న అట్లీ, ఈ కొత్త ప్రాజెక్ట్‌ను భారీ స్థాయిలో విడుదల చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని సమాచారం.
ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికర వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సినిమా గ్లింప్స్‌ను బాలీవుడ్ బాద్షా షారూఖ్ ఖాన్ చేతుల మీదుగా విడుదల చేయాలని చిత్ర బృందం ఆలోచిస్తున్నట్టు టాక్ వినిపిస్తోంది. ఒకవేళ ఇది నిజమైతే, అది సాధారణ ప్రమోషన్ మాత్రమే కాకుండా గ్లోబల్ మార్కెటింగ్ స్టాటజ్రీగా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికే అల్లు అర్జున్ పుష్ప2 సినిమాతో దేశవ్యాప్తంగా భారీ గుర్తింపు పొందారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాలు, ఉత్తరాది రాష్ట్రాల్లో ఆయనకు మంచి ఫ్యాన్ బేస్ ఏర్పడింది. అయితే షారుక్ ఖాన్‌కు ఉన్న అంతర్జాతీయ క్రేజ్ మరో స్థాయిలో ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఆయనకు కోట్లాది అభిమానులు ఉన్నారు. అందుకే షారుక్ ఖాన్ ఈ సినిమా గ్లింప్స్‌ను లాంచ్ చేస్తే, అది కేవలం ఒక ప్రాంతీయ సినిమా ప్రమోషన్‌గా కాకుండా 'ఇండియన్ బిగ్గెస్ట్ ప్రాజెక్ట్'గా ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో సినిమాపై భారీ హైప్ ఏర్పడుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. షారుక్ ఖాన్
సోషల్ మీడియా ద్వారా జరిగే ప్రచారం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులకు చేరుతుంది. దీంతో అమెరికా, యూరప్, గల్ఫ్ దేశాలు వంటి విదేశీ మార్కెట్లలో సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కులకు భారీ డిమాండ్ ఏర్పడే అవకాశముంది. ప్రస్తుతం ఈ వార్తలపై అధికారిక ప్రకటన వెలువడలేదు.

## నాలుగేళ్ల వివాహ బంధానికి చెల్లుచీటి



నటి హన్సిక తన భర్త నుంచి విడాకులు తీసుకుని,. నాలుగేళ్ల వివాహబంధానికి ముగింపు పలికారు విడాకుల అనంతరం ఆమె తాజాగా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. పంజాబీ పదం 'చార్దీ కలా..' అని రాశారు. ఎప్పుడూ ఉత్సాహంతో ముందుకుసాగాలని.. ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆశను కోల్పోవద్దని దీని అర్థం. 2022 డిసెంబర్‌లో సోహైల్-హన్సిక వివాహం చేసుకున్నారు. వీరి వివాహాన్ని 'లవ్ షాదీ డ్రామా' అనే పేరుతో డాక్యుమెంటరీ సిరీస్‌గా కూడా విడుదల చేశారు. గతేడాది ఆగస్టులో ఆమె సోషల్ మీడియాలో పెళ్లి ఫొటోలు డిలీట్ చేయడంతో విడాకుల రూమర్స్ మొదలయ్యాయి. మార్చి 11న వీరికి కోర్టు విడాకులు మంజూరుచేసింది. టాలీవుడ్, కోలీవుడ్ ప్రేక్షకులను తన అందం, నటనతో అలరించిన ప్రముఖ నటి హన్సిక మోత్వాని వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్త నెట్టింట ఎంతగా వైరల్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సోహైల్ కతూరియాని ప్రేమించి పెళ్లి చేసుకున్న హన్సిక అతనికి విడాకులు ఇచ్చినట్టు జోరుగా ప్రచారం సాగింది. కొంతకాలంగా ఈ జంట మధ్య విభేదాలు ఉన్నాయని ప్రచారం జరుగుతుండగా, ముంబైలోని బాంద్రా కోర్టు వీరి విడాకులను ఖరారు చేసిందని కొన్ని మీడియా వర్గాల్లో వార్తలు వెలువడ్డాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. అయితే తాజాగా హన్సిక తన సోషల్ మీడియాలో ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. చర్ది కాలా ఆల్వేస్ అనే పంజాబీ కొటేషన్ షేర్ చేయగా, దాని అర్థం ఏంటంటే.. ఎలాంటి కష్టాలలో ఉన్నా కూడా పాజిటివ్‌గా, ధైర్యంగా ఉండాలని దీని అర్థం.అంటే తన జీవితంలో మరో కొత్త అధ్యాయం ప్రారంభించడానికి తాను సిద్ధంగా ఉన్నానని హన్సిక ఇన్‌డైరెక్ట్ కామెంట్ పెట్టి ఉంటుందని నెటిజన్స్ భావిస్తున్నారు. ఇక హన్సిక మోత్వానీ, వ్యాపారవేత్త సోహైల్ కతూరియా 2022 డిసెంబర్ 4న రాజస్థాన్‌లోని జైపూర్‌లో అట్టహాసంగా జరగగా, ఈ పెళ్లి వేడుక ఎంతో గ్రాండ్‌గా జరిగి అప్పట్లో సోషల్ మీడియాలో కూడా పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. పెళ్లి తర్వాత కొంతకాలం వరకు ఈ జంట సంతోషంగా జీవిస్తున్నట్లు కనిపించింది. అయితే పెళ్లి అనంతరం కొన్ని నెలలకే వీరిద్దరి మధ్య విభేదాలు మొదలయ్యాయని సినీ వర్గాల్లో ప్రచారం జరిగింది. గత కొంతకాలంగా హన్సిక తన భర్తకు దూరంగా ఉంటూ తల్లితో కలిసి నివసిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అదే సమయంలో హన్సిక తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి భర్తతో కలిసి ఉన్న పెళ్లి ఫోటోలను తొలగించడం కూడా ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చింది.

## అలా మొదలైంది మా ప్రేమ ప్రయాణం... అల్లు శిరీష్



టాలీవుడ్ యువ హీరో అల్లు శిరీష్ ఇటీవల పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. మార్చి 6న హైదరాబాద్‌లో జరిగిన ఘనమైన వేడుకలో తన ప్రియురాలు నయనిక రెడ్డిని వివాహం చేసుకున్నారు. ఈ పెళ్లి వేడుకకు కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. పెళ్లి తర్వాత ఈ జంట తమ తమ పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అల్లు శిరీష్ తన లవ్ స్టోరీ, పెళ్లి నిర్ణయం, హనీమూన్ ప్లాన్స్ గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. అల్లు శిరీష్ తెలిపిన వివరాల ప్రకారం, నయనికను మొదటిసారి ఒక పార్టీలో కలిశానని చెప్పారు. ఆ పార్టీని హీరో నితిన్, ఆయన భార్య షాలిని కందుకూరి ఏర్పాటు చేశారు. అది హీరో వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి వివాహం సందర్భంగా జరిగిన పార్టీ అని ఆయన వివరించారు. నయనిక, శాలినికి బెస్ట్ ఫ్రెండ్ కావడంతో అక్కడే మొదటిసారి ఇద్దరం కలుసుకున్నామని చెప్పారు. ఆ పరిచయం క్రమంగా ప్రేమగా మారిందని శిరీష్ వెల్లడించారు. డేటింగ్ ప్రారంభించినప్పటి నుంచే ఇద్దరూ పెళ్లి గురించి మాట్లాడుకున్నామని అల్లు శిరీష్ తెలిపారు. భవిష్యత్తులో కుటుంబం ఏర్పాటు చేసుకోవాలని ఇద్దరికీ ఒకే అభిప్రాయం ఉందని చెప్పారు. తమకు పుట్టబోయే పిల్లలు ఇంట్లో తప్పకుండా తెలుగులో మాట్లాడాలని కూడా ఇద్దరూ నిర్ణయించుకున్నామని కూడా చెప్పారు. నయనికలో తనకు అత్యంత నచ్చిన విషయం ఆమె సెన్స్ ఆఫ్ హ్యూమర్ అని శిరీష్ చెప్పారు. ఆమె చాలా సూటిగా మాట్లాడుతుందని, ఏ విషయమైనా నేరుగా చెప్పేస్తుందని అన్నారు. ఏదైనా నచ్చకపోతే అదే విషయాన్ని స్పష్టంగా చెబుతుందని తెలిపారు. తన జీవితంలోని అన్ని విషయాలను ఆమెతో పంచుకుంటానని, తన సినిమాల గురించి కూడా నయనిక నిజాయితీగా అభిప్రాయం చెబుతుందని శిరీష్ వెల్లడించారు. ఒకసారి నయనికతో కలిసి కాఫీ షాప్‌కు వెళ్లిన విషయం బయటకు తెలిసి కుటుంబ సభ్యులకు కూడా సమాచారం వెళ్లిందని శిరీష్ చెప్పారు. స్నేహా రెడ్డి, నయనిక సోదరి నిహారిక మంచి స్నేహితులు కావడంతో వారి ప్రేమ గురించి కుటుంబంలో అందరికీ తెలిసిపోయిందని చెప్పారు. హనీమూన్ గురించి కూడా అల్లు శిరీష్ మాట్లాడారు. ప్రస్తుతం ఇద్దరూ తమ తమ పనుల్లో బిజీగా ఉన్నారని చెప్పారు. కొత్త అపార్ట్‌మెంట్‌ను రెడీ చేసుకుంటున్నామని, నయనిక కూడా తిరిగి తన పనితో బిజీ అయిందని చెప్పారు.




## సముద్ర ఖని కార్మేని సెల్వం

నేటి ఆధునిక కాలంలో డబ్బు, కుటుంబం మరియు మనుషుల ఆశయాల చుట్టూ తిరిగే ఆసక్తికరమైన కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'కార్మేని సెల్వం'. పాత్‌వే ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అరుణ్ రంగరాజులు నిర్మాతగా, రామ్ చక్రి దర్శకత్వంలో తెలుగు, తమిళంలో రూపొందిన ఈ ద్విభాషా చిత్రం ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. సముద్రఖని కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్ కీలక పాత్ర పోషించగా, లక్ష్మీ ప్రియా, అభినయ, కార్తిక్ కుమార్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. ప్రముఖ సంస్థ పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తుండగా, యువరాజ్ దక్షన్ ఛాయాగ్రహణం అందించారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. డబ్బు సంపాదించడానికి చాలా మార్గాలు ఉన్నాయి అంటూ విలక్షణ నటుడు సముద్రఖని చెప్పే పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైన ఈ టీజర్, నేటి సమాజంలో ఉన్న ఆర్థిక సవాళ్లను కళ్ళకు కట్టినట్లు చూపిస్తోంది. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ కల్చర్, ఈఎంఐల భారం, క్రిప్టో-టో పెట్టుబడులు మరియు త్వరగా ధనవంతులు కావాలనే ఆశతో చేసే ప్రయత్నాలు మధ్యతరగతి జీవితాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయో ఇందులో అర్థవంతంగా చూపించారు. సముద్రఖని తన కుటుంబంతో గడిపే హృద్యమైన సన్నివేశాలు ఒకవైపు, విదేశాల్లో ఒంటరిగా కనిపించే దృశ్యాలు మరోవైపు సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి. టీజర్ చివర్లో 'రిచ్ కావాలంటే రిచ్ మనిషిలా ఖర్చు చేయడం నేర్చుకోవాలి? డబ్బు లేకపోతే అప్పు తీసుకుని ఖర్చు చేయాలి' అని సముద్రఖని చెప్పే డైలాగ్ నేటి వినియోగదారి తత్వానికి అద్దం పడుతోంది. సామాజిక సందేశంతో పాటు కమర్షియల్ విలువలతో రాబోతున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.

## డాల్బీ సినిమాస్ ఫార్మేట్‌లో పెద్ది విడుదల



తెలుగులో అగ్ర తారల సినిమాలు అత్యాధునిక సాంకేతిక హంగులతో రూపొందుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలవుతుండడంతో అందుకు తగ్గ ప్రమాణాలు తమ సినిమాల్లో కనిపించేలా జాగ్రత్తలు తీసుకొంటున్నాయి నిర్మాణ సంస్థలు. రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రాన్నీ డాల్బీ సినిమాస్ ఫార్మేట్‌లో విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు ప్రకటించాయి. ప్రత్యేకమైన కథా నేపథ్యం, భారీస్థాయి యాక్షన్ అంశాలు, భావోద్వేగాల మేళవింపుగా రూపొందుతున్న ఈ సినిమా డాల్బీ ఫార్మేట్‌లో ప్రేక్షకులకు మరింత ఘనమైన, ప్రత్యేకమైన అనుభూతిని పంచుతుందని సినీ వర్గాలు చెప్పాయి. ఈ ఏడాది భారీస్థాయి అంచనాల మధ్య రూపొందుతున్న సినిమాల్లో 'పెద్ది' ఒకటి. ఏప్రిల్ 30న విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ నటిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకుడు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తున్నారు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.